రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## కాపాడలేకపోతే
# తుపాకులివ్వండి

**దళితులకు స్వీయరక్షణే శరణ్యమా**
**బిఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు**

**షాద్‌నగర్, నవంబరు 24, ప్రభాతవార్త :** ఎక్కడ ఏ సంఘటన జరిగినా బహుజన వర్గాలే చితికి పోతున్నారని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆవేదన వ్యక్తంచేశారు. షాద్‌నగర్ నియోజకవర్గం ఎల్లంపల్లి గ్రామంలో పరువు హత్యకు గురైన ఎర్ర రాజశేఖర్ కుటుంబాన్ని సోమవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని పోలీసులు రక్షించలేకపోతే వారి రక్షణకు గ్రేహౌండ్స్, ఆక్టోపస్ తరహాలో కమాండో ఫోర్స్ ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. పేదలు తమను తాము రక్షించుకోవటానికి వారి చేతికి ఆయుధాలు ఇవ్వాలంటూ సంచలన సలహా ఇచ్చారు. బహుజన ప్రజలను రక్షించడం చేతకాకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని హోం మంత్రిత్వ శాఖను తన చేతుల్లో పెట్టుకొని పేదలను ఆపదలు కాపాడకపోతే ఆ పదవి ఎందుకని వెంటనే రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు. ఎల్లంపల్లి గ్రామానికి చెందిన ఎర్ర రాజశేఖర్ పరువు హత్యకు గురైన నేపథ్యం వెనుక పోలీసుల నిర్లక్ష్యం నిండుగా కనిపిస్తుందని ఆయన ఆరోపించారు. న్యాయం చేయమని పోలీస్ స్టేషన్ కు వెళ్తే



రాజశేఖర్ తండ్రిని పరామర్శిస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

ప్రొఫెషనరీ ఎస్ఐ శ్రీకాంత్, ఏఎస్ఐ శ్రీరాములు మృతుని పట్ల అతని కుటుంబ సభ్యుల పట్ల పరకశంగా వ్యవహరించారని వారి చావుకు వీరు కూడా బాధ్యత వహించాల్సిన

మిగతా 2లో

# రోల్ మోడల్ కొడంగల్



మధ్యాహ్న భోజన పథకం కోసం వంటశాల శంకుస్థాపనలో పాల్గొన్న సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి, సిఎం సోదరుడు తిరుపతిరెడ్డి తదితరులు



మహిళా సంఘాలు కొనుగోలు చేసిన బస్సును ప్రారంభిస్తున్న సిఎం, మంత్రులు

## నియోజకవర్గం ప్రజల రుణం తీర్చుకుంటా

**పారిశ్రామిక, విద్యా రంగాల్లో అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తా**
**ఇండస్ట్రియల్ కారిడార్‌లో ఉద్యోగాలకు స్థానిక యువతకే పెద్దపీట**
**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా**

**కొడంగల్, నవంబరు 24, ప్రభాతవార్త :** కొడంగల్ నియోజకవర్గాన్ని దేశంలోనే రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాననని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. సోమవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ సమీపంలోని ఎన్కెపల్లి రోడ్డులో అక్షయపాత్ర ఫౌండేషన్ అధ్వర్యంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన షెడ్డుకు శంకుస్థాపన చేశారు. కొడంగల్, కోస్గీ, మద్దూర్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, గుండుమాల్, కొత్తపల్లి, దుద్యాల మండలాల్లో అక్షయపాత్ర ద్వారా 312 పాఠశాలల్లోని 28వేల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కలగనుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ .. గత పాలకుల హయాంలో ఈ నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైందని మండి పడ్డారు. ఇక్కడి ప్రజల ఆశీర్వాదంతో ముఖ్యమంత్రిని అయిన తాను వారి రుణం తీర్చుకుంటానన్నారు. ఇండస్ట్రియల్ కారిడార్‌తో ఈ ప్రాంత యువతకు ఉద్యోగ అవకశాలు కల్పించనున్నట్లు తెలిపారు. కొడంగల్ నియోజకవర్గం పారిశ్రామిక, విద్యా రంగాల్లో అభివృద్ధి చెందే దిశగా కృషి చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు తమ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదన్నారు.

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి గొప్ప దార్శనికుడని, ఆయన సీఎం కావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు జవాబుదారి తనంగా పనిచేస్తుందని చెప్పారు. పశుసంవర్ధకశాఖ మంత్రి వాకిట శ్రీహరి మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి అపర భగీరథుడని కొనియాడారు. రూ.4,500 కోట్లు ఖర్చు చేసి కొడంగల్, నారాయణపేట్, మక్తల్ ప్రాంతాలకు కృష్ణా జలాలు అందించేందుకు బృహత్తర కార్యక్రమం చేపట్టినట్టు వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి అక్కడే జరిగిన హోమం, యజ్ఞంలో పాల్గొన్నారు. తర్వాత నియోజకవర్గంలో రూ.103కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.5.83 కోట్లతో నియోజకవర్గంలో 28 అంగన్‌వాడీ భవనాలు, రూ.5.01 కోట్లతో ప్రభుత్వ పాఠశాలల్లో 23 అదనపు తరగతి గదులు, రూ.3 కోట్లతో 10 గ్రామపంచాయతీల భవనాలు, రూ.3.65 కోట్లతో బంజార భవన్, రూ.కోటితో కొడంగల్‌లో ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ భవనాలు, 1.30కోట్లతో అగ్నిమాపక కేంద్రం, రూ.1.40 కోట్లతో కొడంగల్‌లో స్విమ్మింగ్ పూల్, రూ.4.91 కోట్లతో కమ్యూనిటీ హాళ్ళు.. కంపౌండ్‌వాల్, రూ.4.45 కోట్లతో సిసి రోడ్లు, రూ.2.95 కోట్లతో అదనపు తరగతి గదులు, గ్రంథాలయ భవనాల నిర్మాణం, రూ.60 కోట్లతో కొడంగల్ పట్టణంలో రోడ్డు విస్తరణ నిర్వహించనున్నారు. మహిళా సంఘాల సభ్యులకు రూ.300 కోట్ల వడ్డీలేని రుణాల చెక్కును సీఎం అందజేశారు. మైనార్టీ శాఖ ద్వారా 625 మంది లబ్ధిదారులకు ఆర్థిక సహయ నిమిత్తం వికారాబాద్, నారాయణపేట్ జిల్లాలోని కొంతమంది లబ్ధిదారులకు పౌల్ట్రి, గొర్రెల ఫైమ్ ఏర్పాటు నిమిత్తం ఆర్థిక సహయ చెక్కులను సిఎం అందజేశారు. రూ.5 కోట్లతో ప్రభుత్వ వసతి గృహం నిర్మాణం, కోస్గీ వ్యవసాయ మార్కెట్‌లో కొత్త అభివృద్ధి పనులు చేపట్టేందుకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో పరిగి, తాండూర్ ఎమ్మెల్యేలు రాంమోహన్‌రెడ్డి, బుయ్యని మనోహర్‌రెడ్డి, రాష్ట్ర పోలీస్‌హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మెన్ గురునాథ్‌రెడ్డి, వికారాబాద్, నారాయణపేట్ జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్‌లు రాజేష్‌రెడ్డి, వార్ల విజయ్‌కుమార్, వికారాబాద్, నారాయణపేట జిల్లాల కలెక్టర్‌లు ప్రతీక్‌జైన్, సిక్తాపట్నాయక్, వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, కడా ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి, అక్షయపాత్ర ఫౌండేషన్ ఛైర్మెన్ సత్యగౌడ చంద్ర ప్రభుదాస్‌జీతో పాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**అల్పాహారం తయారీ షెడ్డుకు ప్రారంభోత్సవం**

కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో గల హరేక్రిష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ షెడ్‌ను సోమవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పరిశీలించారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి హెలిక్యాప్టర్‌లో వచ్చిన ముఖ్యమంత్రి తాండూర్ మార్గంలోని హెలిప్యాడ్ వద్ద నుంచి నేరుగా కిచెన్ షెడ్‌కు చేరుకున్నారు. కిచన్‌షెడ్‌లో అత్యాధునిక సాంకేతికతతో వంటలు చేసే యంత్రాలను, వాటి ద్వారా ఒకేసారి వందల మందికి అవసరమైయ్యే అల్పాహారం తాయారీ విధానాన్ని ఆ ఫౌండేషన్ నిర్వహకులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సీఎం దోశలు చేసే యంత్రాన్ని స్విచ్ అన్ చేసి

మిగతా 2లో

# ఎట్టకేలకు దేవుడి ఆస్తులకు రక్షణ

**కబ్జాదారుల చేతిలో 14.21 ఎకరాల భూములు**
**డాక్యుమెంట్లు తారుమారు**
**దేవాదాయశాఖ జోక్యంతో రెవెన్యూ అధికారులు రంగప్రవేశం**
**ఆలయానికి స్వాధీనం చేసి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు**



వేణుగోపాలస్వామి దేవస్థానం భూముల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తున్న దేవాదాయశాఖ అధికారులు, గ్రామస్తులు

**పూడూరు, నవంబరు 24, ప్రభాతవార్త :** ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉన్న దేవాదాయ భూములను ఎట్టకేలకు సోమవారం దేవాదాయశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పరిధిలోని చెన్‌గోముల్ గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 48లో 14ఎకరాల 21 కుంటల భూమి పరిగి పట్టణానికి చెందిన శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానం పేరుమీద ఉంది. అయితే రియల్‌ఎస్టేట్ ప్రభావంతో ఈమధ్యకాలంలో కొందరు ప్రైవేట్ వ్యక్తులు దస్త్రాలను తారుమారు చేసి సదరు దేవస్థానం భూమిని కబ్జాచేసినట్లు పలువురు గ్రామస్తులు ఆరోపిస్తూ సంబంధిత శాఖతోపాటు కోర్టును కూడా ఆశ్రయించారు.

దీంతో దేవాదాయశాఖ అధికారులు స్పందించి సోమవారం చెన్‌గోముల్ గ్రామానికి చేరుకొని గ్రామంలోని 48 సర్వేనెంబరులో ఉన్న 14 ఎకరాల 21గుంటల విస్తీర్ణపు శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానం భూమిని గుర్తించి స్వాధీన పరుచుకొని సదరు భూమిలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా దేవాదాయశాఖ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ అనిత మాట్లాడుతూ చెన్‌గోముల్ గ్రామంలోని పరిగి పట్టణానికి చెందిన శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానం భూమిని ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకుంటాయని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ తహశీల్దారు హరిత, రంగారెడ్డిజిల్లా దేవాదాయశాఖ సహాయ కమీషనర్ చంద్రశేఖర్, దేవాదాయశాఖ ఈఓ నరేందర్, పరిశీలకులు మోహన్‌రెడ్డి, గ్రామపాలనాధికారి సాయికృష్ణ, గ్రామస్తులు యాద గిరిగౌడ్, సుధాకర్‌గౌడ్, నవీన్, నర్సింలు, మనోహర్‌గౌడ్, రాకేష్, మహేందర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




మేడ్చల్ జిల్లాలో వృద్ధుల ర్యాలీ దృశ్యం

# వృద్ధుల వాకథాన్ విజయవంతం

**నేడు కలెక్టరేట్‌లో సీనియర్ సిటిజన్స్‌డే**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 24, ప్రభాతవార్త :** వృద్ధులను గుర్తించటం, గౌరవించటం మన సాంప్రదాయం... వారి జీవితంలో సాధించిన విజయాలను గుర్తించటంతో పాటు, వారి ఆరోగ్యంగా ఉండాలని కోరుకోవటం కూడ ముఖ్యం. వృద్ధాప్యం నెలకొన్న ఒడిదుడుకులు తెలుసుకుని వారిలో మరింత చైతన్యం కల్పించటం అత్యవసరంగా భావించవచ్చు. వయో వృద్ధులు ప్రపంచ కార్యాచరణను నడిపించే మార్గదర్శకుల లక్ష్యంగా ముందుకు వెళ్లటం, మన ఆకాంక్షలు, మన శ్రేయస్సు, మన హక్కులు అనే అంశాలపై వృద్ధులు అవగాహన పొందటానికి వారోత్సవాలను నిర్వహించారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం-2025, జిల్లాలో వృద్ధాప్య వారోత్సవాలను జిల్లా అధికారులు వివిధ ప్రాంతాల్లో నిర్వహించటం జరిగింది. దీనిలో భాగంగానే మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా మహిళా, శిశు, వృద్ధుల, దివ్యాంగుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లో 25న మంగళవారం సీనియర్ సిటిజన్స్‌డేను నిర్వహించటానికి సంబంధిత శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వారోత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 12నుంచి 19వ తేదీ వరకు రోజు వారీగ వృద్ధాశ్రమాల్లో, పలు ప్రధాన ప్రాంతాల్లో వృద్ధులకు ఆటల పోటీలు, వినోద కార్యక్రమాలు నిర్వహించారు. వయోవృద్ధులకు ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఉదయం సమయాల్లో వాక్‌థాన్ నిర్వహించి సీనియర్ సిటిజన్స్‌కు వారి హక్కులపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ వారోత్సవ కార్యక్రమాల్లో జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా కూడ పాల్గొని వారిని మరింత ఉత్సాహం కల్పించిందని చెప్ప వచ్చు. జిల్లా స్థాయిలో వృద్ధుల చట్టాలపై, ఆరోగ్య, చురుకైన వృద్ధాప్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో వృద్ధులకు అవగాహన కల్పించటం ర్యాలీలు నిర్వహించి వారిలో మరింత చైతన్యం కల్పించటం జరిగిందని మేడ్చల్ జిల్లా సంక్షేమ అధికారి శారద పేర్కొన్నారు. వృద్ధుల హెల్ప్‌లైన్ నెంబరు 14567ను అవసరాలకు, సమస్యలు ఉన్నా వినియోగించుకోవటానికి ప్రభుత్వం టోల్‌ఫ్రీనెంబరు సౌకర్యం కూడ హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది. జిల్లా వ్యాప్తంగా సుమారు 79 ఓల్డ్‌జ్ హోమ్స్ ఉన్నట్లు, ఇవీ పూర్తిగ ప్రైవేట్ సంస్థల ఆద్వర్యంలోనే కొనసాగుతున్నాయి. వీటిలో సుమారు 1500మంది వరకు వృద్ధులు ఆశ్రయం పొందుతున్నారు. వీరి పూర్తి బాధ్యత మంచి చెడు, ఆలనా, పాలనా అంతా ఆయా సంస్థలే

మిగతా 2లో



# అధికారులంతా బిజీ

**పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నం**

**రంగారెడ్డి అర్బన్, నవంబరు 24, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో జిల్లా అధికారయంత్రాంగం నిమగ్నమైంది. ఆర్డీఓ, ఎంపీడీఓల పరిధిలో వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో రిజర్వేషన్లు ఖరారు చేయడంతో పాటు మహిళా స్థానాలకు డ్రా పద్ధతిలో రిజర్వేషన్లు కేటాయించిన సంగతి తెలిసిందే. ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లకు ఈసి ఆదేశాలు ఇవ్వడంతో రిజర్వేషన్లు, ఓటరు జాబితా తయారు చేయడంలో సంబంధిత శాఖాధికారులు పనిలో బిజి అయ్యారు. రెండు, మూడు రోజులల్లో నోటిఫికేషన్ రానున్న తరుణంలో అన్ని సిద్ధం చేస్తున్నారు. ఓటరు జాబితాతో పాటు రిజర్వేషన్లు ఖరారు చేశారు. ఇప్పటికే అధికారులు జిల్లాలో అన్ని పోలింగ్ బూతులు, బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసుకున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన వెంటనే అధికారులు పూర్తి స్థాయిలో నిమగ్నం కానున్నారు. డెడికేషన్ కమిషన్ నివేదిక ఆధారంగా కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీరాజ్ 2018 చట్టాన్ని సవరించింది. ఈనేపథ్యంలో గత పంచాయతీఎన్నికలలో ఉన్న రిజర్వేషన్లను మార్చాల్సి వచ్చింది. ఈ క్రమంలో ప్రభుత్వం బీసీ డెడికేషన్ కమీషన్ నుంచి నివేదిక కోరింది. ఈ నివేదిక ఆధారంగా జిల్లా అధికారులు సర్పంచ్, వార్డుల రిజర్వేషన్లను ప్రకటించారు.

మిగతా 2లో

# ఇంత చిల్లర రాజకీయాలు అవసరమా

**ఆసుపత్రిలో ఉంటే శాపనార్థాలు పెట్టారు**
**ప్రజల ఆశీర్వాదమే నాకు శ్రీరామ రక్ష**
**బిఆర్ఎస్‌పై ఎంపి కొండా ధ్వజం**




యూనిటీ మార్చ్‌లో పాల్గొని మాట్లాడుతున్న ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి

**వికారాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త :** గుండె ఆపరేషన్ చేయించుకుని ఆసుపత్రిలో ఉంటే..బీఆర్ఎస్ సోషల్ మీడియా వాళ్ళు, కేటీఆర్ సోషల్ మీడియా సైన్యం తనను చచ్చిపోవాలని శాపనార్థాలు పెట్టారని చేవెళ్ళ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కేటీఆర్ పై మండి పడ్డారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బ్లాక్ గ్రౌండ్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల్లో పాల్గొని, అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తనకు గుండె ఆపరేషన్ అయ్యి ఆసుపత్రిలో ఉంటే, బీఆర్ఎస్ వారు మాత్రం తన చావు ను కోరుకు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా సోషల్ మీడి యాలో నువ్వు చావు అని పోస్టులు పెడతారా.. ఇంత చిల్లర రాజకీయాలు అవసరమా అని ఎంపీ కొండా ఉద్ఘాటించారు. తనకు అన్ని పార్టీలో మిత్రులు ఉన్నా రని, ఎంతో మంది తన ను త్వరగా కోలుకోవాలని వాట్స్‌యాప్, ఎస్ఎంఎస్‌లు, ఫోన్‌లు సైతం చేశారని, అందరి ప్రేమ అభిమానం వల్లే తా ను త్వరగా కొలుకునట్లు ఆయన మీడియాకు తెలిపారు. ప్రజల ఆశీర్వాదం ఉన్నంత కాలం తనకు ఏమి కాదని, ఏదైన అయితే బీఆర్ఎస్ వారికే అవుతుందని చమత్కరించారు. సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి సందర్భంగా యువత ముందుకు వచ్చి యూనిటీ మార్చ్ చేయడం ఆనందంగా ఉందన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత చిన్న చిన్న రాజ్యాలను దేశంలో విలీనం చేసి దేశాన్ని అఖండ భారతదేశంగా మార్చారని గుర్తు చేశారు. పటేల్ దేశానికి చేసిన సేవలు మాటల్లో చెప్పలేనివని అన్నారు. హైదరాబాద్ సంస్థానాన్ని సైతం భారతదేశంలో విలీనం చేసి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించారని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలు, యువకులు పటేల్‌కు కృతజ్ఞతగా ఆయన జయంతి ఉత్సవాల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కన్వీనర్ ప్రహ్లాద్‌రావు, నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష కోట్లు దోచేసినా అరెస్ట్ చేయరేం ?

**కుటుంబ పాలనలో రాష్ట్రం దివాలా**
**ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**

**పెద్దేముల్, నవంబరు 24, ప్రభాతవార్త:** కేసిఆర్ కుటుంబ పాలనలో ధనిక రాష్ట్రాన్ని దివాళ తీయించారని చెవెళ్ళ పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కై బిజెపిపై ఆరోపణలు చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. లక్ష కోట్లు దోచుకున్న కేటిఆర్‌ను జైల్లో పెట్టె దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. సోమవారం పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో నిర్వహించిన బిజేపి జెండా ఆవిష్కరణకు ఆయన ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రం పేదల

మిగతా 2లో




కేవలం ముగ్గురు అధికారుల హాజరుతో ముగిసిన ప్రజావాణి

# ప్రజావాణి వినేవారేరి?

**11:45కి ముగ్గురే హాజరు**
**శాఖాఅధికారుల కుర్చీలన్నీ ఖాళీ**
**సమస్యలు ఎవరికి చెప్పుకోవాలంటూ స్థానికుల ఆగ్రహం**
**కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తా: ఎంపిడివో హామీ**

**ధారూరు, నవంబరు 24 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ప్రజావాణి నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రజల ద్వారా వారి సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి ప్రజావాణిలో అప్పటికప్పుడు అక్కడ ఉన్న ఆ శాఖకు సంబంధించిన అధికారికి ఆ సమస్య మండల అధికారులు సిఫారసు చేసి పరిష్కరించాలని ప్రజావాణి ఏర్పాటు చేశారు. కానీ ధారూర్ మండల కేంద్రంలో మాత్రం ప్రజా సమస్యలపై పట్టనట్లుగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి మొక్కుబడిగా నిర్వహిస్తుండడంతో సంబంధిత శాఖ అధికారులు ఎవరు కూడా ప్రజావాణికి హాజరు కావడం లేదు. ధారూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తారు. ఉదయం 11:45 అయిన మండల వ్యవసాయ శాఖ అధికారి, ఎంపీడీవో టైపిస్ట్, రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ ముగ్గురు అధికారులు మాత్రమే ప్రజావాణిలో ఉన్నారు. మిగతా అధికారుల కుర్చీలన్నీ ఖాళీగా ఉన్నాయి. అధికారుల తీరు ఇలా ఉండడంతోనే ప్రజావాణికి స్పందన కరువైనట్టు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. సోమవారం రెవెన్యూ శాఖకు సంబంధించిన ఒకటి దరఖాస్తు వచ్చినట్లు అధికారులు చెప్పారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి హాజరుకాని

మిగతా 2లో



ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

# రెండేళ్ల పాటు నరకయాతన పడ్డాం

**వైన్‌షాపులకు ఈసారి అనుమతి ఇవ్వొద్దు**

**కలెక్టరేట్ వద్ద ఈస్ట్ ఆనంద్‌బాగ్ కాలనీవాసుల ఆందోళన**
**ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 24, ప్రభాతవార్త :** రెండేళ్ల నుంచి ఈ వైన్స్ వల్ల నరకయాతన అనుభవించాం..మళ్లీ ఈ సారి కూడ ఇక్కడే కొత్త వైన్స్ ఏర్పాటు చేయటానికి ప్రయత్నం జరుగుతుందని, ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని జిల్లా కలెక్టర్ ఈ వైన్స్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వవద్దని మల్కాజ్‌గిరి డివిజన్‌లోని ఈస్ట్ ఆనంద్‌బాగ్ కాలనీ వాసులు ప్రజావాణిలో మొరపెట్టుకున్నారు. ఆ కాలనీలో ఏర్పాటు చేస్తున్న వైన్స్ పక్కన ఆలయం కూడ ఉందని, ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని ఈ వైన్స్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వవద్దని ఆ కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి రోజు రాత్రి సమయంలో గొడవలు, అరుపులు, రోడ్డుపైనే మద్యం సేవించటం, ఉమ్మి వేయటం, గుట్కాలు వేసుకోవటం, చెత్తచెదారం వేయటం, కాలనీ మహిళలు కూడ బయట తిరగని పరిస్థితి దాపురించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. జిల్లా అదనపు

మిగతా 2లో



గ్రామసభలో మాట్లాడుతున్న టెక్నికల్ అసిస్టెంట్ కొండల్

## చిన్న రైతులకు ఉచితంగా ఉపాధి హామీ

**జిల్లేడు చౌదరిగూడెం, నవంబరు 24, ప్రభాతవార్త :** గ్రామాలలోని రైతులకు ఉపాధి హామీ పథకంలో ఉచితం గ పనులు చేయనున్నట్లు టెక్నికల్ అసిస్టేంట్లు కొండల్, వినోద్‌కుమార్‌లు అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరి గూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల, వీరన్నపేట గ్రామా లలో ఉపాధి హామీ గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపా ధి హామీ పథకం ద్వార గ్రామంలో అనేక పనులు చేపట్ట వచ్చుని వారు తెలిపారు. రైతులు ఉపాధి హామీని ఉపయోగించుకుని తమ పొలాలను చదును చేసుకో వచ్చుని, ఫాంపాడ్లు, చిన్న ఊటకుంటలు, తోటల పెంప కాలు, పశువుల కొటాలు తదితర పనులు చేసుకోవచ్చుని వారు పెర్కొన్నారు. ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న వారికి మాత్రమే ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించనున్నట్లు వారు తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్రవన్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు లింగంగౌడ్, లక్ష్మీయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అంతర్గత మురుగు కాలువ పనులను ప్రారంభిస్తున్న చలివేంద్రంపల్లి రాజు

## అభివృద్ధి పనులకు శ్రీకారం

**జిల్లేడు చౌదరిగూడెం, నవంబర్, 24, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలలో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. మండల కేంద్రంలోని బీసి కాలనీలో అంతర్గత మురుగుకాలువ పనులను ఆయన ప్రారంబించారు. కాస్లాబాద్ తాండాలో ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ పనులకు పూజలు చేశారు. రావిర్యాల, కాస్లాబాద్ గ్రామాలలో ఓట్‌చోరి సిగ్నిచర్ కాంపియన్ స్టాప్ ధి థీఫ్ ఆఫ్ అవర్ ఓట్స్ అనె కార్యక్రమంలో భాగంగ ఓటర్ల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, భాస్కర్, మల్లేష్, పాపయ్య, తిరుపతయ్య, జంగయ్య, నర్సింహులు, హాజర్‌ఆలీ, ఖలీల్, నవీన్, రాజు, గోపాల్, రాజేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి

## వందేమాతరం స్పూర్తితో పనిచేద్దాం

**కొందుర్గు, నవంబరు 24 ప్రభాతవార్త :** వందేమాతరం స్పూర్తితో ముందుకు సాగుదామని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం మండల పరిధిలోని ముట్పూర్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు జనార్దన్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, పార్టీ నాయకులు శివారెడ్డి, బలవంత రెడ్డి, బోయ అశోక్, విజయ్ కుమార్ శివకుమార్, కృష్ణయ్య, సాయి, వీరేశం తదితరులు పాలుగోన్నారు.

### ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా

## జ్యూట్‌ను వినియోగించాలి

**ఘట్‌కేసర్, నవంబరు 24, ప్రభాతవార్త:** ప్లాస్టిక్‌తో అనేక అనర్థాలు కల్గుతున్నందున ప్రత్యామ్నాయంగా జనపసంచులను వాడాలని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని సెంట్రల్ ఇన్సిస్టూట్ ఆఫ్ టూల్ డిజైన్ (సిఐటిడి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జూట్ బ్యాగ్ తయారీ కేంద్రాన్ని సోమవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించి జ్యూట్ బ్యాగుల వాడకాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. జ్యూట్ బ్యాగుల తయారీ ద్వారా స్వయం ఉపాధి పొందడానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, డాక్టర్ మీసాల మల్లేశ్, కందకట్ల పద్మారెడ్డి, పోలగోని మధుసూధన్‌గౌడ్, నర్సింగ్‌రావు, అభిలాష్‌యాదవ్, అందెల సాయియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులంతా బిజీ

(మొదటి పేజీ తరువాయి)

ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లను జనాభా లెక్కలను బీసీ రిజర్వేషన్లకు కులగణన సర్వేను ప్రామాణికంగా నివేదిక తయారు చేశారు.దీంతో రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయింది.ఇక షెడ్యూల్ విడుదల కావలిసి ఉంది. జిల్లాలో గ్రామపంచాయితీల సర్పంచ్ స్థానాలు 526, 50శాతం మహిళలకు కేటాయించారు. ఎస్టీ జనరల్ 49,మహిళ42,ఎస్సీ జనరల్ 55,మహిళ 51,బిసి జనరల్ 50,మహిళ 42,జనరల్ 125,జనరల్ మహిళ 112 కేటాయించారు.అదేవిదంగా జిల్లాలోని 526 గ్రామమంచాయితీ లోని 4668వార్డు సభ్యులకు రిజర్వేషన్‌లు కేటాయించారు.

## డ్రగ్స్ విక్రేతలను పట్టుకున్న మాదాపూర్ ఎస్ఓటి పోలీసులు

### - 4.5 గ్రాముల హెరాయిన్ స్వాధీనం

**నార్సింగి, నవంబర్ 24 ప్రభాతవార్త :** డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరిని మాదాపూర్ ఎస్ఓటి పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన దాల్మియ, లక్కన్ బర్మాలు నూతన సంవత్సరం వేడుకల కోసం డ్రగ్స్‌ను తరలిస్తున్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం నార్సింగి మైహోం అవతార్ లేబర్ క్యాంపు వద్ద డ్రగ్స్ అమ్ముతు న్నట్లు ఎస్ఓటి పోలీసులకు విశ్వసనీయంగా సమాచారం అందింది. వెంటనే అక్కడికెళ్లిన ఎస్ఓటి పోలీసులు హెరాయిన్‌ను విక్రయి స్తున్న దాల్మియ, లక్కన్ బర్మాలను రెడ్‌హ్యాం డెడ్‌గా పట్టుకున్నారు. వీరివద్ద నుంచి 4.5గ్రాముల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకొని, ఇద్దరు విక్రే తలను అరెస్టు చేసి, ఎన్‌డిపిఎస్ యాక్ట్ కింద కేసును నార్సింగి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఒలింపిక్స్ లక్ష్యంగా అథ్లెటిక్స్ పోటీలకు సిద్ధం కావాలి

..బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి
..అంతర్జాతీయ క్రీడాకారిణి నందిని
..తెలంగాణ క్రీడా పాఠశాలలో జరిగిన అస్మిత లీగ్ అథ్లెటిక్స్ పోటీలు




తెలంగాణ క్రీడా పాఠశాలలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల ప్రారంభకార్యక్రమంలో పాల్గొన్న అంతర్జాతీయ క్రీడాకారిణి నందిని,తదితరుల దృశ్యం



అస్మిత అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొన్న బాలికల దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 24, ప్రభాతవార్త:** 2036 ఒలంపిక్స్ లక్ష్యంగా బాలికలు అథ్లెటిక్స్ పోటీలకు సిద్దం కావాలని, బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని, అథ్లెటిక్స్ పోటీల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని అంతర్జాతీయ క్రీడా కారిణి నందిని సూచించారు. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని హకీంపేట్‌లోని తెలంగాణ క్రీడా పాఠశాలలో అస్మిత లీగ్ అథ్లెటిక్స్ పోటీలను ఆమె ముఖ్య అథితిగా విచ్చేసి ప్రారంభించారు. 2036 ఒలంపిక్స్ అథ్లెటిక్స్ పోటీలకు బాలికలు సన్నద్ధం కావటానికి ఈ పోటీలను నిర్వహించి ఎంపిక చేయటానికి అస్మిత కేల్ ఇండియా లీగ్ శ్రీకారం చుట్టారు.

అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కేలో ఇండియా స్పోర్ట్సు అథారిటీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహిస్తున్న అస్మిత కేలో ఇండియా లీగ్ బాలికల అథ్లెటిక్స్ క్రీడలు ప్రారంభమైనాయి. బాలికలలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయటానికి జాతీయ స్థాయిలో శిక్షణ కోసం భారత ప్రభుత్వం, స్పోర్ట్సు అథారిటీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహిస్తున్నందున ఈ పోటీలు బాలికలకు ఉపయోగపడనున్నాయి. చదువుతో పాటు క్రీడలు కూడ బాలికలకు అవసరమని ఒలంపిక్స్ పోటీలకు రాణించే విధంగా పోటీల్లో పాల్గొని జాతీయ స్థాయిలో రాణించాలని అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని అంతర్జాతీయ క్రీడాకారిణి నందిని సూచించారు. ఈ పోటీల్లో సుమారు 250మంది బాలికలు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు కోచ్‌లు లక్ష్మణ్, జిల్లా కోచ్ రాజశేఖర్, పలువురు పాల్గొన్నారు.



డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్‌ను సన్మానిస్తున్న ఘట్‌కేసర్ నాయకులు

## వజ్రేశ్‌యాదవ్‌కు కాంగ్రెస్ నాయకుల సన్మానం

**ఘట్‌కేసర్, నవంబరు 24, ప్రభాతవార్త:** మేడ్చల్ డిసిసి అధ్యక్షులుగా ఎన్నికైన తోటకూర వజ్రేశ్‌యాదవ్‌కు సన్మానాల వెల్లువ కొనసాగుతున్నది. అధిష్టానం జిల్లా కాంగ్రెస్ బాధ్యతలను మేడ్చల్ నియోజకవర్గం బోడుప్పల్‌కు చెందిన వజ్రేశ్‌యాదవ్‌కు అప్పగించడంతో నియోజకవర్గంలోని నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు సోమవారం బోడుప్పల్‌లోని వజ్రేశ్‌యాదవ్ నివాసానికి వెళ్లి కలిశారు. ఈసందర్భంగా వజ్రేశ్‌యాదవ్‌ను నాయకులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. యాదవ్ నాయకత్వంలో జిల్లాలో కాంగ్రెస్‌పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు మామిండ్ల ముత్యాలుయాదవ్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మాజీ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు మీసాల మల్లేశ్, జిల్లా ఎస్‌సీ సెల్ కన్వీనర్ మేకల దాసు, మైనారిటీసెల్ జిల్లా కార్యదర్శి ఎం.ఎ.రహమాన్, సోసైటీ మాజీ డైరక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు పైళ్ల లత, మున్సిపల్ వర్కింగ్ ప్రెసిటెంట్ బొక్క సుధాకర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచులు వేముల సత్తయ్యగౌడ్, వేముల పరమేశ్‌గౌడ్, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎంఎం.ఫారూఖ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, మాజీ వార్డుసభ్యులు కంచర్ల వెంకట్‌రెడ్డి, గుర్జకుంట నర్సింహ్మా, నానావత్ సురేశ్‌నాయక్, మెడబొయిన జంగయ్య, కీసరగుట్ట డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, నాయకులు కవాడి మాధవరెడ్డి, నార్ల మల్లేశ్‌యాదవ్, సల్మాన్‌ఖాన్, ముద్దం మల్లేశ్‌యాదవ్, కవాడి వామన్‌రెడ్డి, పైళ్ల జంగారెడ్డి, కందకట్ల సందీప్‌రెడ్డి, మల్లారెడ్డి, నర్సింహ్మారెడ్డి, దామోదర్, టింకు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

### -నిత్యం హరేరామ హరేకృష్ణ నామ సప్తాహం

**ఘట్‌కేసర్, నవంబరు 24, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్ గీతామందిర్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో జరిగే రజతోత్సవాలకు నిర్వహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం, శ్రీమద్భగవద్గీతా భక్త సమాజం సభ్యులు మాట్లాడుతూ 48వ శ్రీమద్భవద్గీతా జయంతి సందర్భంగా అఖండ హరేరామ నామ సప్తాహము, 506వ శ్రీశివరామకోటి జపయజ్ఞ గీతాజ్ఞాన యజ్ఞము, శ్రీభూసమేత శ్రీవేంకటేశ్వరస్వామి రజతోత్సవం సందర్భంగా శ్రీసుదర్శన లక్ష్మీ వేంకటేశయాగసహిత బ్రహ్మోత్సవాలు ఈనెల 25 నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ఈనెల 28న సంకల్పం, విష్వక్సేనపూజ, పుణ్యాహవాచనం, ఋత్విక్కవరణం, దీక్షాధారణ, అగ్నిప్రతిష్టాపన, అకల్మషహోమం, మృత్సంగహణ, యాగశాలావిహారణ, అగ్నిమధనం, పంచాగ్ని ప్రణయనం, నవగ్రహ మంటపారాధాన, నవమూర్త్యావాహన, ప్రదాన హోమాలు, 20న అష్టోత్తర పుష్కర జలాభిషేకం, నవగ్రహపాలిక నవమూర్తి, కుంభార్చనలు, శ్రీసుదర్శన, శ్రీలక్ష్మీ వేంకటేషయాగం, లక్ష్మీయాగం, సాముహిక కుంకుమార్చనలు, 30న శ్రీసుదర్శన, లక్ష్మీవెంకటేశ యాగం, శ్రీభూసమేత శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం, వెంకటేశ నవగ్రహ హోమాలు, విశేషార్చనలు, డిసెంబర్ 1న శ్రీసుదర్శన, లక్ష్మీవెంకటేశ యాగం, శ్రీరాధాకృష్ణుల లీలా కళ్యాణోత్సవం, ఊరేగింపు, స్వామి రథోత్సవం, 2న లక్ష్మీ వెంకటేశ యాగం, మహాశాంతి హోమం, పూర్ణాహుతి, అవభృదస్నాం, కుంభాభిషేకం, మహాదాశీర్వచన, సాయంత్రం స్వామి వారి పుష్పయాగోత్సవం, పవళింపు సేవ, ఈనెల 30, డిసెంబర్ 1, 2 తేదీలలో యజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఘట్‌కేసర్ ఆత్మబోధ పీఠం వ్యవస్థాపకులు-శ్రీశివరామకోటి జపయజ్ఞ సర్వాధ్యక్షులు శ్రీసదానందయోగీశ్వరులు (చింతపండు సంజీవయ్య) ఆధ్వర్యంలో ఉత్సవ కార్యక్రమాలు ఖండవిల్లి రమణాచార్యులు, ఎవిఎస్‌ఆర్‌కె. ఆచార్యులు, యజ్ఞపూజా కార్యక్రమాలు జగర్లపూడి రాధాకృష్ణశర్మల ద్వారా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశామని తెలిపారు. మల్కాజ్‌గిరి ఎంపీలు ఈటల రాజేందర్, రవిచంద్ర, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిలను ఆహ్వానించామని, భక్తులు అధిక సంఖ్యలో బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరింది.

# బైక్ అదుపుతప్పి చెట్టుకు ఢీ

### -ఇద్దరు నేపాలీల మృతి-రాత్రి ఘటన ఉదయం వెలుగులోకి



**ఘట్‌కేసర్, నవంబరు 24, ప్రభాతవార్త:** బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొట్టగా ఇద్దరు యువకులు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీలో ఉంటున్న దామర్ టమాట (18), కమల్ టమాట (20)లు ఈనెల ఆదివారం రాత్రి 11 గంటలకు హోండాఆక్టివా బైక్ మీద కీసర వైపుకు వెళ్తుండగా బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన చెట్టును ఢీకొట్టింది. దీంతో ఇద్దరు కింద పడగా తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందారు. అర్ధరాత్రి ప్రమాదం జరుగడంతో చెట్లలో పడ్డ వారిని ఎవరు చూడకపోగా ఉదయం వరకు ఈసంఘటన వెలుగులోకి రాలేదు. ఉదయం ఈరోడ్డుపై వెళ్తున్న ఓవాహనదారుడు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు చేరుకొని పరిశీలించారు. అజాగ్రత్తగా బైక్ నడపడంతోనే అదుపుతప్పి చెట్టును ఢీకొట్టారని ఇద్దరి తలలకు తీవ్రగాయాలై రక్తస్రావం జరిగి మృతిచెందారని తెలిపారు. మృతదేహాలను గాంధీ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టమ్ పూర్తి చేయించామని, మృతులు ఇద్దరు నేపాల్ దేశానికి చెందిన వారు కాగా ఇడబ్ల్యుఎస్‌కాలనీలో అద్దెకు ఉంటున్నారని తెలిపారు. మృతుని తండ్రి మాన్‌సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఘట్‌కేసర్ ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి.

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబరు 24 ప్రభాతవార్త :** ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అధికారులకు ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (40) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసంనిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూపరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ె౦వెన్యూ శాఖ- 08, ఇతర శాఖలు 32, మొత్తం 40 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి.

## కాపాడలేకపోతే తుపాకులివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

అవసరం ఉందని వెంటనే వీరిని సర్వీస్ నుండి తొలగించాలని ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. పరువు హత్య సంఘటనకు బాధ్యత వహించి ఇక్కడ పర్యవేక్షణ నిర్వహిస్తున్న అధికారులపై కూడా శాఖ పరమైన చర్యలు చేపట్టాలని ఆర్‌ఎస్ ప్రవీణ్ డిమాండ్ చేశారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కెసిఆర్ మరియమ్మ కేసులో పోలీసులపై కఠిన చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. పరువు హత్య జరిగి మనిషి ప్రాణం అత్యంత దారుణంగా అవమానియా రీతిలో సంఘటన జరిగితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారని ముఖ్యంగా సంబంధిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనర్సింహా మంత్రులు బాధిత కుటుంబాన్ని ఎందుకు పరామర్శించడం లేదని ప్రశ్నించారు. మృతుడి తండ్రి మల్లేష్కు నూట మూడు డిగ్రీల జ్వరం ఉన్నా కూడా ఎవరు ఎందుకు పలకరించడం లేదని ఆర్‌ఎస్ ప్రవీణ్ ప్రశ్నించారు. డెక్కన్ సిమెంట్ వ్యవహారంలో కన్నులు పెట్టి బెదిరించిన ముఖ్యమంత్రి అనుచరుడు రోహన్ రెడ్డి లాంటి వారిని వెంటనే కాపాడి మంత్రి కొండ సురేఖ ఇంటికి పోలీసులు పంపించిన ముఖ్యమంత్రి ఇలాంటి బహుజన వర్గాల వారు రక్షణ కోరితే ఎందుకు ముఖ్యమంత్రి స్పందించడం లేదని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలన అంటున్న ముఖ్యమంత్రికి ప్రజలను పాలించే నైతిక హక్కు లేదని ఈ సంఘటనకు బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

లేదంటే ఉన్నత వర్గాలకు ఆయుధాలు ఎలా లైసెన్సీ ఇచ్చి ఇస్తారో అలాగే బహుజనుల చేతికి ఆయుధాలు ఇచ్చి వాటికి లైసెన్స్ కల్పించి వారి రక్షణ వారు చేసుకునే విధంగా కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ సవాల్ విసిరారు. ప్రభుత్వం సంఘటన జరిగినప్పుడు ఇచ్చి ఏదో చేతులు దులుపుకుంటే సరిపోదని, దిశా తరహాలో జరిగిన ఎన్కౌంటర్ మాదిరిగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వెంటనే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులకు కఠిన శిక్ష పడేవిధంగా చూడాలని, నిర్భయ కేసులో ఇలాంటి చర్యలు తీసుకున్నారు అలా చర్యలు తీసుకోవాలని ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న ఎంపి కొండా విశ్వేశ్వరరెడ్డి

## లక్షల కోట్లు దోచేసినా అరెస్ట్ చేయరేం?

(మొదటి పేజీ తరువాయి)

సంక్షేమం కోసం పెద్ద ఎత్తున పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. వివిధ సబ్సిడీలు, పథకాల రూపంలో కుటుంబానికి రూ.లక్ష వరకూ ప్రయోజనం చేకూరుస్తోందని చెప్పారు. తమ పార్లమెంటు పరిధిలో కేంద్ర నిధుల ద్వారా రూ. 13 కోట్లతో 200 సిసి రోడ్లు వేశామని గుర్తుచేశారు. గ్రామీణ స్థాయిలో వీధిలైట్లు, రోడ్లు, వంటి అభివృద్ధి పనుల నిర్వహణకు, రుణాలు, బీమా తదితర ఆర్థిక సౌకర్యాల కల్పనకు కేంద్రం పెద్దపీట వేస్తోందని వివరించారు. పిఎం అవాస్ కింద తాము మంజూరు చేసిన ఇళ్లకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లగా పేరు మార్చి ప్రచారం చేసుకుంటోందని దుయ్య బట్టారు. ప్రధాని నరేంద్రమోడీతోనే దేశం సురక్షితంగా ఉంటుందని, దేశానికి బిజెపి జెండా అవసరమని ఎంపీ స్పష్టంచేశారు. బిజెపి క్షేత్ర స్థాయి నుంచి ఎదిగేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని పిలుపు నిచ్చారు. సర్దార్ వల్లబాయి పటేల్ స్ఫూర్తితో దేశాభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్, దిశా కమిటి మెంబర్ వడ్ల నందు, లలిత, బాలేశ్వర్ గుప్తా, సాహు శ్రీలత, బంటారం లావణ్య, రజనీకాంత్, సందీప్ కుమార్, వీరేశం, శ్రీధర్‌రెడ్డి, నాగారం మల్లేశం, నరోత్తంరెడ్డి, శాంతుకుమార్, క్రిష్ణ ముదిరాజ్, బొప్పి శ్రీహరి, హరీష్ గౌడ్, రాంచెందర్, శంకర్, ప్రదీప్, మల్లు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి వినేవారేరి?

(మొదటి పేజీ తరువాయి)

అధికారులపై కలెక్టర్‌కు నివేదిక పంపిస్తా ం. ఇప్పటికే హాజరుకాని అధికారులకు లెటర్ల ు పంపించా ను. హాజరుకాని అధికారుల పట్ల చర్యలు తప్పకుండా తీసుకుంటాము. మళ్లీ ప్రజావాణిలో అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా చూస్తా ను.

## రెండేళ్ల పాటు నరకయాతన పడ్డాం

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియలు ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. మేడ్చల్ జిల్లా మల్కాజ్‌గిరి ఎక్సైజ్ యూనిట్ పరిధిలోని ఈస్ట్ ఆనంద్‌బాగ్ (హనుమాన్‌నగర్ రోడ్డు) ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న వైన్స్ షాపుకు అనుమతి ఇవ్వవద్దని ఆ ప్రాంత కాలనీవాసులు జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో వినతిపత్రాన్ని అందజేశారు. దీని పక్కనే రెండు ఆంజనేయస్వామి, సాయిబాబ ఆలయాలు, అపార్ట్‌మెంట్లు ఉన్నాయని, రోడ్డు పక్కనే ఉండటం వల్ల ఇబ్బందికరంగ ఉందని ప్రజలు వైన్స్ వల్ల తిరగలేని పరిస్థితి ఏర్పడిందని ఈ సారి ఈ వైన్స్‌కు అనుమతి ఇవ్వవద్దని వారు జిల్లా అదనపు కలెక్టర్ ముందు గోడను వెల్లబుచ్చుకున్నారు. ఇటీవలనే ఎక్సైజ్ శాఖ ఎ-4వైన్స్‌షాపుల కోసం నిర్వహించిన టెండర్లలో 11, 17 నెంబర్ల వైన్స్‌లు దక్కించుకున్న నిర్వాహకులు ఆనంద్‌బాగ్‌లో వైన్స్ ఏర్పాటు చేయటానికి ప్రయత్నిస్తున్నారని నిబంధనలకు విరుద్ధంగ ఉండే స్థలంలో వైన్స్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వవద్దని వారు కోరారు. గత రెండేళ్ల నుంచి ఇబ్బందులు పడ్డాం..మళ్లీ పునరావృతం కాకుండ మాకు న్యాయం చేయాలని వారు ప్రజావాణిలో కోరారు. అయితే ఆలయం ఉన్నప్పటికీ దేవాదాయశాఖ గుర్తింపులో ఆలయం లేదన్న నిబంధనలు వర్తించవన్న కారణంతో మళ్లీ వైన్స్ ఏర్పాటుకు యత్నిస్తున్నారని దీన్ని కాలనీవాసుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని వైన్స్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వవద్దని వారు కోరారు. అగ్నిమాపక నిబంధనలు పాటించకుండ మున్సిపల్, టౌన్‌ప్లానింగ్, అనుమతులు ఉల్లంఘించి నిర్మించిన భవనంలో వైన్స్ కోసం వినియోగిస్తున్నారని, పర్మిట్‌రూమ్‌కు కూడ నిబంధనలు పాటించరని ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని వెంటనే జిల్లా కలెక్టర్ పరిశీలించి కొత్త వైన్స్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వవద్దని ఆ కాలనీవాసులు వై.మాదుసూదన్, రమేశ్, ఎండి యూసుఫ్, అశోక్‌కుమార్, వెంకటేశ, వై.వాసుదేవరెడ్డి, పలువురు ఫిర్యాదు చేసి మొరపెట్టుకున్నారు. ప్రజావాణిలో వివిధ ప్రాంతాల వారు పలు అంశాలపై వివిధ సమస్యలపై జిల్లా వ్యాప్తంగ పలువురు దరఖాస్తులను, ఫిర్యాదులను, వినతిపత్రాలను ప్రజలు అందజేశారు. ఎక్కువగా రెవెన్యూ సమస్యలు, ఫింఛన్లు, డబుల్‌బెడ్‌రూమ్‌లు పలు వాటి కోసం ప్రజావాణిలో విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు, డిఆర్‌ఓతో పాటు జిల్లా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల వాకథాన్ విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

చూసుకుంటున్నట్లు చెప్పవచ్చు. అయితే ప్రస్తుత సమాజంలో వృద్ధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్న కుటుంబాలు చాలానే ఉంటాయని చెప్పవచ్చు. తల్లిదండ్రుల ఆస్తులు పొందుతున్నా వారి ఆలనా, పాలనా చూడని పలు సంఘటనలు కూడ దాదాపు చూస్తునే ఉంటాం. ఇటువంటి విషయాలు జిల్లా అధికారుల దృష్టికి కూడ రావటం, తమని కుమారులు, కుమార్తెలు పట్టించుకోవటం లేదని ఫిర్యాదులు కూడ కలెక్టరేట్‌లో రావటం జరుగుతుంది. ఈ విషయంలో వృద్ధులకు సీనియర్ సిటిజన్స్‌కు ఈ వారోత్సవాలలో కొంత మేరకు అవగాహన సంబంధిత అధికారులు కల్పించినట్లు అధికారులు పేర్కొనటం జరిగింది. వృద్ధులకు, కుమారులకు, కుమార్తెలకు కూడ కౌన్సిలింగ్‌లు జిల్లా మహిళా, శిశు, వృద్ధుల,దివ్యాంగుల సంక్షేమ శాఖల ద్వారా కౌన్సిలింగ్‌లు నిర్వహిస్తూ చర్యలు సైతం తీసుకుంటున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి శారద పేర్కొన్నారు. జిల్లా అధికారులను ఆశ్రయించిన వృద్ధులకు (సీనియర్ సిటిజన్స్)కు తగిన పరిష్కారం కూడ చూపుతున్నట్లు వివరించారు. జిల్లా వ్యాప్తంగ ఉన్న ఓల్డ్‌జ్ హోమ్స్ నుంచి సీనియర్ సిటిజన్స్‌ను, వివిధ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్స్ సభ్యులను,పలువురు వృద్ధులను మంగళవారం జిల్లా కలెక్టరేట్‌కు ఆహ్వానించి సత్కరించటానికి జిల్లా సంబంధిత శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇటీవల జరిగిన వారోత్సవాల్లో నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు కూడ బహుమతులను దీనిలో అందించనున్నారు. ఈ నెల 25న జిల్లా కలెక్టరేట్‌లో జరిగే సీనియర్ సిటిజన్స్ వారోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సీనియర్ సిటిజన్స్‌డేలో వృద్ధులకు మరింత అవగాహన కల్పించనున్నట్లు దీనిలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా సంక్షేమ అధికారి శారద కోరారు.

## రోల్ మోడల్.. కొడంగల్

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారు. అనంతరం మద్దూర్ మండలం మహిళా సంఘం సభ్యులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అందించిన నూతన బస్సును సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులు ప్రారంబించారు. అలాగే అక్షయపాత్ర ఫౌండేషన్ మధ్యాహ్న భోజన కిచెన్ షెడ్‌ను సీఎం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ, రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్‌మెంట్, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి, పరిగి, తాం దూర్ ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, బుయ్యని మనోహర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

### రేపు భారత రాజాంగ దినోత్సవాన్ని నిర్వహించాలి

**ఘట్‌కేసర్,నవంబరు 24, ప్రభాతవార్త:**ఈనెల 26న 76వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించి అంబేద్కర్ భారత రాజ్యంగ నిర్మాణంలో చేసిన కృషిని భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన భాధ్యత అందరిపైన ఉందని పీబిఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ పిలుపునిచ్చారు.

# చెంచులకు సొంతింటి కల సాకారం

..ఇందిరమ్మ మాడల్ కాలనీ నిర్మాణం పనులు ప్రారంభం
...ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

**పెద్దేముల్, నవంబరు 24, ప్రభాతవార్త:** ఇందిరమ్మ రాజ్యంలో చెంచు



జేసిబితో పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కుటుంబాల సొంతింటి కళ సాకారం అవుతోందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్దేముల్ మండలంలోని చైతన్యనగర్‌లో ఇందిరమ్మ మాడల్ కాలనీ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గ పరిధిలో గల ప్రతి చెంచు కుటుంబానికి అన్ని వసతులతో ఇట్లు నిర్మిస్తామని అన్నారు. నియోజకవర్గంలోని చెంచు కుటుంబాలకు మొదటి విడతగా 177 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. చైతన్యనగర్‌కు 163, బషీరాబాద్ మండలం నీళ్ళపల్లి గ్రామానికి 14 ఇండ్లు మంజూరయ్యాయని అన్నారు. ప్రభుత్వ స్థలం ఇచ్చి రూ.5 లక్షలతో ఇంటి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. అభివృద్ధి, ప్రజాసంక్షేమమే ప్రజాప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ధారా సింగ్, కోటపల్లి మార్కెట్ కమిటి ఛైర్మెన్ అంజయ్య, వైస్ ఛైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు, మండల పార్టీ అధ్యక్షులు కొండపురం గోపాల్, నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి, రుద్రారం మహిపాల్‌రెడ్డి, సాయిని శ్రీనివాస్‌రెడ్డి, ఉప్పరి మల్లేశం, రాధక్రిష్ణరెడ్డి, శోభా రాణి, గోపాల్, డివై నర్సిములు, శంకర్, కోటపల్లి బందెన్న, హర్షవర్ధన్ రెడ్డి, ఇందూరు మహేష్, తహిసిల్దార్ వెంకటేష్ ప్రసాద్, యంపిడిఓ రతన్‌సింగ్, పంచాయతీ కార్యదర్శి నాగరాణి, అంజిలయ్య పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు వినతి పత్రం

**యాచారం, నవంబరు 24, ప్రభాతవార్త:** ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అంటూ సోమవారం ప్రజావాణిలో తెలంగాణ భూముల పరిరక్షణ సమితి కోశాధికారి మంద లింగం ఫిర్యాదు చేశారు. యాచారం మండలం, మాల్ గ్రామపంచాయతీ నల్లవెల్లి రెవెన్యూ సర్వేనెంబర్ 640,567,531 ప్రభుత్వ భూములలో జరిగిన కబ్జా విషయమై తెలంగాణ భూముల పరిరక్షణ సమితి కోశాధికారి మందలింగం సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ని కలిసి ఫిర్యాదు చేశారు. మాల్ గ్రామపంచాయతీ ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 640 కబ్జాకు గురి కావడంతో గతంలో మాల్ గ్రామ ప్రజలు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో అట్టి భూమిని సర్వే చేసి హద్దులు నిర్మించడంతో, పక్కనే ఆనుకొని ఉన్న ప్రైవేటు వెంచర్ నిర్వాహకులు తమ స్వార్థం కోసం అధికారుల తో చేతులు కలిపి మరల సర్వే చేసి ప్రభుత్వ భూమిని కబ్జా చేయడం జరిగింది అని, ఇట్టి విషయం మీద గతంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో దాదాపు 8 సార్లు ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు. కానీ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అలాగే

## ప్రభుత్వ భూములను కాపాడండి

సర్వేనెంబర్ 567,531లలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి సర్వే నెంబర్ వేయకుండా గ్రామపంచాయతీ నుండి అక్రమంగా ఇంటి నెంబర్లను సృష్టించి డాక్యుమెంట్లను తయారుచేసి రిజిస్ట్రేషన్ చేసుకుని దర్జాగా అమ్మకాలు, కొనుగోలు జరుపుతున్నారన్నారు. ఈ విషయంపై గతంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. కానీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు అన్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని ఆయన ప్రశ్నించారు. ఈ అక్రమ భూ కబ్జాపై వెంటనే అధికారులు స్పందించాలని ఇందులో ఎవరి పాత్ర ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడే వరకు మా ఉద్యమం కొనసాగుతుందని లింగం అన్నారు. కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకొని ఉంటే పట్టించుకోని స్థానిక నేతలు, అధికారులను చూస్తుంటే పలు అనుమానాలకు తావిస్తుందని ఆయన అన్నారు. మూడు రోజుల్లో అధికారులు భూమిని స్వాధీనం చేసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని మంద లింగం ఈ సందర్భంగా హెచ్చరించారు.

## పాలకుడిలా కాకుండా సేవకుడిలా అభివృద్ధి చేస్తున్నా

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్

**షాద్‌నగర్, నవంబరు 24, ప్రభాతవార్త :** అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని సమయానూసారంగా ప్రతి కాలనీ అభివృద్ధి చేస్తానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం షాద్‌నగర్ మున్సిపాలిటీ ఒకటవవార్డ్ మిలినీయ టౌన్‌షిప్‌లో మున్సిపల్ సాధారణ రూ. 39.60లక్షలు నిధులతో అండర్ గ్రౌండ్ పనులకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ అభివృద్ధి నిరంతర ప్రక్రియని అది దశలవారీగా పనులు చేపడతామని అన్నారు. అధికారం చేజారి పోగానే ఇంట్లో కూర్చుని సోషల్ మీడియాలో ప్రశ్నిస్తూ కాలక్షేపం చేస్తున్న కొందరు ప్రతిపక్ష నాయకులను చూస్తూ ఉన్నానని ఆయన విమర్శలు గుర్తించారు. పదేళ్లు కనీస వసతులు కల్పించలేని నాయకులు ఈరోజు ప్రశ్నిస్తుండడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియని వాటిని చేసుకుంటూ పోతానని అన్నారు. గతంలో అభివృద్ధిని గాలికి వదిలేసిన వారు ఇప్పుడు ప్రశ్నలు గుప్పిస్తుండడం సిగ్గుచేటని ఎమ్మెల్యే అన్నారు. మున్సిపల్ కమిషనర్ సునీత, మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ బాబర్ అలీఖాన్ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, గౌస్ ఖాన్, నేతలు అగ్గనూర్ బ్సస్వ, రఘు నాయక్, మహ్మద్ ఇబ్రహీం, శ్రీకాంత్ రెడ్డి, అందే మోహన్, ముబారక్ ఆలీ ఖాన్, ఖదీర్, మహబూబ్, అన్వర్, మాధవలు యాదవ్, మసూద్ ఖాన్, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, బాల గంగ దర్ తిలక్, సాయి కుమార్, కొప్పునూరి ప్రవణ్, కరుణాకర్, దిలీప్, మురళీమోహన్ (అప్పి)బీరప్ప, శంకర్, పాషా, శ్రీను నాయక్, గోపాల్ నాయక్, రాజేష్ గౌడ్, సుదర్శన్, మనీష్, జగదీశ్, వాసు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

## వీర్‌శెట్టిపల్లిలో దుప్పట్ల పంపిణీ

**తాండూరు, నవంబరు 24, ప్రభాతవార్త :** తాండూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం రూరల్ మండలం వీర్‌శెట్టిపల్లిలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు ఆర్.శరణుబస్సప్ప నేతృత్వంలో క్లబ్ సభ్యులు రమేష్‌చంద్రపండిట్, బసనప్ప పర్యాద రామకృష్ణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతినెలా లయన్స్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలను, ఆపరేషన్లను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ రోజు పండిట్ జన్మదినం సందర్భంగా 92 మంది గ్రామస్తులకు దుప్పట్లు అందజేశామని శరణు తెలిపారు. కార్యక్రమంలో వివేక్‌సేవా సమితి అధ్యక్షుడు బీడే వీరభద్రప్ప, మాజీ సర్పంచ్ బీడే నాగప్ప, నజీర్ తదితరులు పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

## డిసిసి అధ్యక్షుడికి సన్మానం

**తాండూరు, నవంబరు 24, ప్రభాతవార్త :** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా నియమితులైన ధారాసింగ్ జాదవ్‌కు తాండూరు మైదాన్ మిత్రమండలి తరపున ఘనంగా సత్కరించారు. గ్రామ స్థాయి నుంచి 35 ఏండ్లుగా ప్రజాసేవకు అంకితమైన ధారా సింగ్ ప్రజాక్షేత్రంలో ఓటమి ఎరు గనినేతగా నిలబడ్డారని కొనియా డారు. సర్పంచ్‌గా, ఎంపిటిసిగా, జడ్పిటిసిగా రెండుసార్లు, ఎఫ్ఎ సిఎస్ ఛైర్మన్‌గా, డిసిఎంఎస్ డైరెక్టర్‌గా గెలుపొంది పెద్దేముల్ మండలానికి ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు. గిరిజన కుటుంబంలో జన్మించిన ధారాసింగ్‌కు అన్నివర్గాల ప్రజలు ఆదరించడం గర్వకారణమని, ఆయన పార్టీ మంచి గుర్తింపు ఇచ్చిందని మాజీ జడ్పిటీసీ శ్రీనివాస్‌రెడ్డి, టిజెఎస్ నేత సాంబూరు సోమశేఖర్, శ్రీనివాసచారి, చెనిమిళ్ల బస్వరాజ్, సురేందర్‌రెడ్డి తదితరులు అభినందించారు. ఇలా ఉండగా మరో కార్యక్రమంలో పార్టీ శ్రేణులు కూడా ఆయనను ఘనంగా సత్కరించి మిఠాయిలు తినిపించారు.



ధారాసింగ్‌ను సత్కరిస్తున్న దృశ్యం

## అభివృద్ధికి నోచని గ్రామాలను కన్హ దత్తత తీసుకోవాలి

కాంగ్రెస్ సీనియర్ నేత, జిల్లెల్ల బాల్ రెడ్డి డిమాండ్

**నందిగామ , నవంబరు 24, ప్రభాతవార్త :** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కన్హ తపోవనం నిర్వాహకులు చిన్నచిన్న గ్రామాలను దత్తతకు తీసుకొని అన్ని మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలని నందిగామ కాంగ్రెస్ సీనియర్ నేత, ఉత్తమ రైతు అవార్డు గ్రహీత జిల్లెల్ల బాల్ రెడ్డి డిమాండ్ చేశారు. అక్షర ముక్క రాని అమాయక రైతులను నమ్మించి వారి ఇళ్ల చుట్టూ కందిరీగల్లాతిరిగి తక్కువ ధరలతో భూములు కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూములిస్తే ఉపాధి, అవకాశాలను కల్పిస్తామని, నందిగామ మండలాన్ని దత్తకు తీసుకుంటామని, అన్ని మౌలిక సదుపాలను కల్పిస్తామని హామీ ఇచ్చిన రామచంద్ర మిషన్ ట్రస్ట్ నిర్వాహకులు తీరా శాంతివనం నిర్మించాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని ఆయన ఆరోపించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యాదయ్య

## ఇందిరమ్మ ఇండ్లతోనే సొంతింటి కల సాకారం

**షాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త :** గత పదేండ్ల బ్రార్ఎస్ పాలనలో గ్రామాల్లో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సిఎం రేవంత్రెడ్డి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి వారి కళ్లలో ఆనందం చూశాడని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఏటఎర్రవల్లి గ్రామంలో నరాల కవిత నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎలుగంటి మధుసూదన్రెడ్డి. సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పీసరి సురేంద్రరెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కావలి చంద్రశేఖర్, పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని లబ్దిదారులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిరుపేదల సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం కాం గ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకుఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటివే కాకుండా ఎన్నికల్లో ఇయ్యని హామీలను సైతం అందజేస్తున్న సిఎం రేవత్ రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అపర్ణ, చేవెళ్ల ఏఎంసీ ఛైర్మన్ పెంటయ్యగౌడ్, మాజీ సర్పంచులు జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మహేందర్ గౌడ్, రవీం దర్నాయక్, మధుసూదనుప్తా, నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఆగిరెడ్డి, వెంకట్ రెడ్డి, వీరేందర్ రెడ్డి, సూర్యగౌడ్, మహేష్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఏట్లఎర్రవల్లిలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య, మధుసూదన్ రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు

## వరించిన లక్కీడ్రా
# 2 సార్లు ఎస్సీ జనరలే

..నందిగామ సర్పంచ్‌లక్కు దక్కేదేవరికో..?
..ఆశవావులకు ముచ్చమటలు పట్టించిన సర్పంచ్ రిజర్వేషన్ లక్కీ డ్రా

**నందిగామ , నవంబరు 24, ప్రభాతవార్త :** నందిగామ అంటేనే కనక వర్షం. ఈ గ్రామపంచాయతీలో గెలిస్తే ఒక ఎమ్మెల్యేగా గెలిచినట్లు భావిస్తారు. అంతటి ప్రాధాన్యత కలిగిన నందిగామ సర్పంచ్ ఎన్నిక అంటే అంత ఆషామాషీ కాదు. శనివారం షాద్నగర్ ఆర్డీవో కార్యాలయంలో తీసిన డ్రాలో నందిగామ ఎస్సీ జనరల్ రెండోసారి వరించడం ఆశ్చర్యం .అంతకు ముందు కూడ లక్కీ డ్రాలో ఎస్సీ జనరల్ వచ్చింది అనే విషయం అందరికీ సుపరిచితమే. ఈ లక్కీ డ్రా కొందరు ఆశావాహులకు నిరాశను కలిగించిందని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఏది ఏమైనా అందరి దృష్టి నందిగామ పైనఉంది. రాబోయే ఎన్నికల్లో నందిగామ బాదుషా(సర్పంచ్) గా ఎవరు గెలుస్తారో వేచి చూడాల్సిందే మరి.

## అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన ముద్విన్, మైసిగండి గ్రామాలు

**కడ్తాల్, నవంబరు 24, ప్రభాత వార్త :** మనుషులకు ఉన్న స్వార్థం వీడితే సంతోషం రెట్టింపు అవుతుందని డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్ సింగల్ విండో ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. సోమవారం కడ్తాల్ మండలంలోని ముద్విన్, మైసిగండి గ్రామాలు ఆధ్యాత్మికత శోభను సంతరించుకున్నాయి. ముద్విన్ గ్రామంలో ఉన్న శ్రీ రామాలయంలో డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ మనరసింహారెడ్డిలతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ముద్విన్ గ్రామంలో పట్నం శ్రీను గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి 18వ మెట్టు మహ పడిపూజ బ్రహ్మశ్రీ కుట్టన్ చంద్రమోహన్ నాయర్ గురుస్వామి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా మైసిగండి శివాలయంలో కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ బి. ఆనంద్ ఆధ్వర్యంలో ముకుంద గురుస్వామి ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి ఇరుముడి మహ పూజలో పాల్గొని



స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. రెండు గ్రామాలు అయ్యప్ప నామస్మరణతో మార్మోగాయి.. అనంతరం గంప వెంకటేష్ గుప్తా, గూడూరు లక్ష్మీ మ నరసింహారెడ్డి అన్న ప్రసాదం ( బిక్ష) కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు భీముడు, శ్రీశైలం, సైదులు, విజయ్, పి రామకృష్ణ, వెంకటేష్, నరేష్, మాదారం మహేష్ గౌడ్, మహేందర్ గౌడ్, గురు స్వామి నరసింహ గౌడ్ స్వామి, రమేష్ గౌడ్, నరసింహ గౌడ్, సురేష్ ముదిరాజ్, సన్నిధానం గురు స్వామి, హనుమాన్ యూత్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి గురుస్వామి, కే సత్యంచారి, శ్రీకాంత్, అమృతం పాండు స్వామి, ఆంజనేయులు, లాయక్

## గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు భూ నిర్వాసితుల సమావేశం

ఎంపీ ఎమ్మెల్యేకు రైతులు వినతి పత్రం అందజేత

**కడ్తాల్, నవంబరు 24, ప్రభాత వార్త :** కడ్తాల్ మండల పరిధిలో గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్ నిర్మాణానికి సంబంధించి నిర్వహించిన భూ నిర్వాసితుల సమావేశంలో ఉద్రిక్తత నెలకొంది. ముఖ్యంగా ఎక్కువైపల్లి, మర్రిపల్లి గ్రామాల రైతులు తమ సమస్యలను తేటతెల్లంగా వెల్లడించారు.

రైతులు మాట్లాడుతూ మీకాన్‌పేట్ ప్రాంతంలో ఎలా ఒకే రేటుతో నష్టపరిహారం చెల్లించారో, మాకు కూడా అదే రీతిలో పరిహారం ఇవ్వాలి. జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా భూమి నష్టం ఒకటే.. కానీ రేట్లు వేరేలా ఎలా పెడతారు? సరైన పరిహారం ఇవ్వకపోతే భూములు ఇవ్వం" అని స్పష్టం చేశారు.

సమావేశంలో ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, తహసిల్దార్, ఎంపీడీవో, పాల్గొన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ కలిసి మాట్లాడుతూ"తెలంగాణ ప్రభుత్వం నిజమైన ప్రజా ప్రభుత్వం. ప్రజల సంక్షేమానికి, అన్ని వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోంది. రైతులకు ఎలాంటి అన్యాయం జరగనివ్వం. మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన పరిష్కారం తీసుకొస్తాం" అని హామీ ఇచ్చారు. అనంతరం ఎక్వాయిపల్లి గ్రామానికి పలు అభివృద్ధి పనుల నిర్మాణానికి ముదిరాజ్ సంఘం భవన్



నిర్మాణానికి ..5 లక్షలు, ఎస్సీ కమిటీ హాల్ ప్రహరి గోడ నిర్మాణానికి మరో ..5 లక్షలు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే ఇందిరానగర్ తండా ఉన్న భూమిని గ్రామ కంఠం రిజిస్ట్రేషన్ చేయాలని ఆర్డీవోకు సూచించినట్లు తెలిపారు. రైతుల అభ్యర్థనలను పూర్తిగా పరిశీలించి న్యాయమైన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ యాట గీతా నరసింహ, వైస్ ఛైర్మన్ భాస్కర్ రెడ్డి, పీసీసి సభ్యులు ఆయిల శ్రీనివాస్ గౌడ్, జోగు వీరయ్య, యాట నరసింహ, రవి కాంత్ గౌడ్, గౌరయ్య, సుమన్, శంకరయ్య, వెంకటేష్, అన్నెపు జంగయ్య, నారాయణ రెడ్డి, లక్ష్మణ్ తదితర రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



తూంకుంటలో మాజీ సర్పంచి ఎద్దు నాగేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన శ్రీఅయ్యప్పస్వామి పూజలు

## ఘనంగా శ్రీఅయ్యప్పస్వామి పూజలు

**శామీర్‌పేట, నవంబరు 24, ప్రభాతవార్త :** తూంకుంటలో శ్రీఅయ్యప్పస్వామి పూజలు ఘనంగా జరిగాయి. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంటలో మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో శ్రీఅయ్యప్పస్వామి పూజలు ఘనంగా కన్నుల పండుగగా జరిగింది. శ్రీఅయ్యప్పస్వామి నామస్మరణతో భక్తి పాటలతో మారుమోగింది. పలువురు శ్రీఅయ్యప్పమాలధార స్వాములు, పలువురు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీఅయ్యప్పస్వామి పూజా కార్యక్రమంలో భాగంగ శ్రీస్వామి వారిని పల్లకిసేవ నిర్వహించారు. శ్రీఅయ్యప్పస్వామి పూజా కార్యక్రమం తరువాత ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. దీనిలో పలువురు నాయకులు, స్వాములు, భక్తులు పాల్గొని శ్రీఅయ్యప్ప స్వామిని దర్శించుకుని పూజలు చేశారు.



వజ్రేశ్‌యాదవ్‌ను కలిసి సన్మానించి అభినందనలు తెలియజేసిన దృశ్యం

## డిసిసి నూతన అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్‌కు అభినందనల వెల్లువ..

**శామీర్‌పేట, నవంబరు 24, ప్రభాతవార్త :** మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా డిసిసి నూతన అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ను మర్యాద పూర్వకంగా పలువురు కాంగ్రెస్ నాయకులు కలిసి సన్మానించి అభినందనలు తెలియజేశారు. సోమవారం శామీర్‌పేట ఉమ్మడి మండలం అలియాబాద్ మున్సి పల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, అభిమానులు నూతన డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్‌ను కలిసి సన్మానించి శుభాబినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్‌తో పాటు మేడ్చల్ ఎఎంసి డైరెక్టర్ తుంకి బిక్షపతి, అలియాబాద్ మాజీ సర్పంచు కె.కృష్ణారెడ్డి, శామీర్‌పేట మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్, మాజీ మండల అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, మండల నాయకులు నర్సింగ్‌రావు, జశ్వంత్‌రెడ్డి, పొన్నాల్ గ్రామ మాజీ ఉపసర్పంచు గడ్డం రమేశ్, పలువురు నాయకులు, అభిమానులు ఆయనను కలిసి సన్మానించి అభినందనలు తెలియజేశారు.



గడ్డం రమేశ్ నూతన డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్‌ను కలిసి సన్మానించి అభినందనలు తెలిపిన దృశ్యం

## ఉరివేసుకొని గృహిణి బలవన్మరణం

**మొయినాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** ఉరివేసుకొని ఓ గృహిణి బలవన్మరణం సంఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, పోలీసులు కథన ప్రకారం మొయినాబాద్ మున్సిపాలిటిలోని గుల్మాన్ కాలనీలో ఉంటున్న కటికెపోగు యాదమ్మ మామిడిపల్లి గ్రామం నందిగామ మండలం నివాసి చేసిన ఫిర్యాదు మేరకు ఆమే కూతురు సోలిపేట నిర్మల (28) వృత్తి గృహిణి, భర్త సాయికుమార్, మొయినాబాద్‌లో గుల్మాన్ కాలనీ నందు నివాసం ఉంటున్నారు, తేది 24.11.2025 నాడు మధ్యాహ్నం 3గంటలకు తన కూతురిని చూడడానికి మొయినాబాద్ గుల్మాన్ కాలనీలో ఉంటున్న తన కూతరు ఇంటికి చూడడానికి వచ్చి తలుపు తెరచి చూడగా నిర్మల ఇంట్లో ఉన్న సీలింగ్‌కు తాడుతో ఉరిపోసుకొని మరణించి ఉన్నట్లు చూశారు, ఇట్టివ ఇషయం పై మొయినాబాద్ పోలీసులుకు ఫిర్యాదు చేయగా నిర్మల మృతురాలు తన వ్యక్తిగత కారనాలతో బలవన్మరణం చేసుకున్నట్లు తెలిపారు, ఇట్టి విషయం పై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు,

## సైబరాబాద్ స్పెషల్ బ్రాంచ్ డీసీపీగా వైవిఎస్ సుధీంద్ర బాధ్యతలు స్వీకరణ

**చేవెళ్ల, నవంబరు 24, ప్రభాతవార్త:** సైబరాబాద్ స్పెషల్ బ్రాంచ్ డీసీపీగా వైవిఎస్ సుధీంద్ర సోమవారం సైబరాబాద్ కమిషనర్ కార్యాలయంలో బాద్యతలు స్వీకరించారు. గతంలో వైవిఎస్ సుధీంద్ర హైదరాబాద్ సీటి టాస్క్‌ఫోర్స్, అవినీతి నిరోధక శాఖ, తెలంగాణ పోలీస్ అకాడమీ డిప్యూటి డైరెక్టర్‌గా, కొమురంబీం ఆసిఫాబాద్ అడిషనల్ డీసీపీగా పనిచేశారు. సైబరాబాద్ స్పెషల్ బ్రాంచ్ డీసీపీగా వైవిఎస్ సుధీంద్ర బాద్యతలు స్వీకరించినంతరం మాట్లాడుతూ సైబర్ నేరాలపై వేగవంతమైన విచారణకు ప్రాధాన్యతనిస్తామన్నారు. ఆన్‌లైన్ మోసాలు, సాంకేతిక నేరాలను ఎదుర్కోవడానికి సంబందిత సాంకేతిక సంస్థల సమన్వయంలో పౌరులను ఆర్థిక మోసాలు, ఆన్‌లైన్‌ను దుర్వినియోగం, ఇతర సాంకేతిక నేరాల బారి నుండి ప్రజలను కాపాడటమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.





ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న సంఘం సభ్యులు, ఆస్పత్రి సిబ్బంది

## జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ హెల్త్ క్యాంప్

**యాచారం, నవంబరు 24, ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో సోమవారం జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు నూకంకృష్ణ ఆధ్వర్యంలో కామినేనిఆస్పత్రి వారిసౌజన్యంతో ఉచిత మెగావైద్యశిబిరాన్ని నిర్వహించారు. హెల్త్ క్యాంపుకు గ్రామంలో విశేష స్పందన లభించింది. వందల సంఖ్యలో రోగులు హాజరై సేవలను పొందారు. 150 మంది కంటి పరీక్షలు నిర్వహించి అందులో కొంతమంది శస్త్ర చికిత్సల కోసం కావలసిన వారికి ఉచితంగా సేవలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సీనియర్ నాయకులు ఒరుగంటి పాండరి, యాదయ్య గౌడ్, మోహన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు కొండాపురం శివకుమార్, కొండాపురం శ్రీనివాస్, సామ మధుకర్, కొండాపురం నాగరాజు, పగిళ్ల వెంకటేష్, సామ పవన్ కళ్యాణ్, హనుమంతు బాబు, పెరమండ్ల విక్రం, ఎడ్ల పవన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .

## పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి కాంగ్రెస్‌లో సముచిత స్థానం

..తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



ధారాసింగ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

**పెద్దేముల్, నవంబరు 24, ప్రభాతవార్త:** పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి కాంగ్రెస్‌లో సముచిత స్థానం లభించడం ఖాయమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యనిమనోహర్‌రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులుగా ఎంపికైన ధారాసింగ్‌ను సోమవారం పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో ఎమ్మెల్యే, నాయకుల సమక్షంలో ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్‌పార్టీ కోసం కష్టపడిపనిచేసి పార్టీని మరింత బలోపేతం చేసిన మాజీ జడ్‌పిటిసి ధారాసింగ్ జిల్లా అధ్యక్షులుగా ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. ప్రజాసంక్షేమం, ప్రాంత అభివృద్ధి, పార్టీ బలోపేతం కోసం కృషి చేసే నాయకులకు కాంగ్రెస్‌లో గుర్తింపు లభించడం ఖాయమని అన్నారు. అందుకు కృషిచేసిన ధారాసింగ్‌జిల్లా అధ్యక్షులుగా కావడం నిదర్శమని అన్నారు. ధారాసింగ్‌ను సన్మానించిన వారిలో కోటపల్లి మార్కెట్ కమిటి ఛైర్మెన్ అంజయ్య, వైస్ ఛైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి , సీనియర్ నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి, ఉప్పరి మల్లేశం, లొంక నర్సిములు, యువనాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, కొండపురంగోపాల్, ఇందూరు ప్రకాష్, జనగాం విజయ కుమార్, యండి రియాజ్, రవిశంకర్, డివై నర్సిములు, నారాయన్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, కోటపల్లి బందెన్న, మైపూస్, హర్షవర్ధన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## హక్కుల సాధనకు బిసిలంతా ఏకమవుదాం

**షాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** హక్కుల సాధనకు బిసిలంతా ఏకమోదామని బిసి రిజర్వేషన్ సాధన సమితి నాయకులు అన్నారు. బిసి రిజర్వేషన్ సాధన సమితి షాబాద్లో నిర్వహిస్తున్న రిలే నిరహార దీక్ష సోమవారంతో 44వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా బిసి రిజర్వేషన్ సాధన సమితి నాయకులు మాట్లాడుతూ... జనాభా దామాషా ప్రకారం బిసిలకు రిజర్వేషన్లు కల్పించి, ఉద్యోగ, ఉపాధి, రాజకీయాల్లో స్థానం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు రాజేందర్ గౌడ్, రవీందర్, శ్రీనివాస్ గౌడ్, రమేష్ యాదవ్, నర్సింహులు, చంద్రయ్య, గౌరీశ్వర్, వెంకటేష్ గౌడ్, గౌతం, పహిల్వాన్, సాబేర్, నర్సింహులు, శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.



రిలే దీక్షలో కూర్చున్న బిసి హక్కుల సాధన సమితి నాయకులు

### ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతల చేయూత అభినందనీయం

**షాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతల చేయూత అభినందనీయమని షాబాద్ ఎంఈవో లక్ష్మణ్ నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని నాగర్ గూడ ప్రాథమిక పాఠశాలలో నాగర్ గుడకు చెందిన తాళ్ల శ్రీనివాస్ గౌడ్ కిచెన్ షెడ్‌ను కట్టించారు. అదే విధంగా పాఠశాలకు దాత బల్వంత్రెడ్డి బ్యాండ్ను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతల సహకారం అవసరమని, ప్రత్యేకంగా కిచెన్ షెడ్ నిర్మించిన శ్రీనివాస్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ కృష్ణగౌడ్, హెచ్ఎంలు విష్ణువర్ధన్ గౌడ్, కృష్ణయ్య, పీఆర్టీయూ మండల కార్యదర్శి కృష్ణ గ్రామస్తులు వెంకటేష్, ముక్తార్, దుర్గేష్, గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఉన్నారు.



కిచెన్ షెడ్ ప్రారంభిస్తున్న దృశ్యం

## స్నేహితుని కుటుంబానికి రూ.64 వేలు ఆర్థికసాయం

కీసర, నవంబర్ 24, ప్రభాతవార్త: కీసర మండలం దమ్మాయిగూడకు చెందిన బాలబోయిన బాలయ్య (40) ఇటీవల విద్యుత్‌షాక్‌తో మరణించగా ఆయన పదోతరగతి స్నేహితులు ఆకుటుంబానికి అండగా నిలిచారు. స్నేహితులందరూ కలిసి వాళ్ల కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. ఆదివారం బాలయ్య కుటుంబాన్ని పరామర్శించి రూ.60 వేలు ఆర్థిక సాయంగా అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. స్నేహితులు ఎ.రవి, ఎండి.హాజీత్, ఎన్.భవాని, డి.సాయినాథ్‌గౌడ్, ఎం.సుధాకర్‌గౌడ్, టి.గాంధీ, ఎన్.ప్రవీణ్‌గౌడ్‌లు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న బాలయ్య మిత్రులు



అత్వెల్లిలో బోనాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న మహిళలు మేడ్చల్

## అత్వెల్లి లో ఘనంగా బోనాలు

**మేడ్చల్ , నవంబరు 24. ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అత్వెల్లిలో పోచమ్మ, ముత్యాలమ్మ బోనాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వెంకయ్యకాలనీలో పురాతన పోచమ్మ, ముత్యాలమ్మ ఆలయాన్ని పునర్ నిర్మాణం చేసి మూడు రోజులపాటు దగ్గర ప్రతిష్ట ఉత్సవాలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహాల ప్రతిష్ట అనంతరం గ్రామస్తులంతా బోనాల పండుగలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహించి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, మహిళలు పాల్గొన్నారు.

శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ

**షాద్‌నగర్, నవంబరు 24, ప్రభాతవార్త :** షాద్ నగర్ పట్టణంలోని శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాల అనంతరం కళావతి బాలరాజ్ దంపతులు అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. పూజా కార్యక్రమాల అనంతరం ఈ కార్యక్రమం జరిగింది, ఇట్టి కార్యక్రమానికి అన్నదాత కుటుంబ సభ్యులతో పాటు శ్రీ శివమారుతి గీతా అయ్యప్పమందిరం కమిటీ సభ్యులు మరియు శ్రీ శివ మారుతీ మందిర అయ్యప్ప స్వామి సన్నిధా నం స్వాములు మరియు రామరాజు స్వామి, రాజు స్వామి (రంగాపూర్ తాటిగడ్డ తండా), గోలెపు నరేందర్, ఇప్పలపల్లి నర్సింహా, సుంకు కేదార్ నాథ్, మూల శేఖర్, పట్వా రి శ్రా వణ్, కొకటం సిద్దు ,దోమ నర్సింహా ,గడ్డమిది జంగయ్య, రాజగోపాల్, స్వాములు కార్యక్రమంలో పాల్గొన్నారు.





పూజల్లో పాల్గొన్న భక్తులు

# డ్రగ్స్ రహిత రాష్ట్రం కోసమే ప్రభుత్వం కృషి

.. ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి
..నారపల్లిలో నూతనంగా మంజూరైన కాప్రా ఎక్సైజ్
..పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి
..రాష్ట్రంలో కొత్తగా 14 ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్లు మంజూరు
... ఉమ్మడి రంగారెడ్డిలోనే 9



పోచారం మున్సిపల్ నారపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన కాప్రా ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ప్రారంభోత్సవంలో విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ప్రభుత్వ చీఫ్ విప్ పి. మహేందర్‌రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 24, ప్రభాత వార్త:** డ్రగ్స్, గంజాయి రహిత తెలంగాణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం పోచారం మున్సిపల్‌పరిధి నారపల్లిలో నూతనంగా మంజూరైన కాప్రా ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌ను సోమవారం మహేందర్‌రెడ్డి పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖను మరింత పటిష్టం చేసేందుకు ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా 14 ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లు మంజూరు చేసినట్లు తెలిపారు. వీటిలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే 9 ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్లు మంజూరు అయినట్లు తెలిపారు. మల్కాజ్‌గిరి సర్కిల్ పరిధిలో నూతనంగా ఘట్‌కేసర్‌లో కాప్రా, అల్వాల్, ఉప్పల్, మేడ్చల్ సర్కిల్ పరిధిలో కొంపల్లి, కూకట్‌పల్లి, సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలో మీర్‌పేట్, పెద్ద అంబర్‌పేట్, శంషాబాద్ సర్కిల్ పరిధిలో గండిపేట్, కొండాపూర్‌లలో కొత్త ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మద్యం అక్రమ రవాణా, కల్తీ నివారించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. గంజాయి డ్రగ్స్ తదితర నివారణ కొరకు శాయశక్తుల ఎక్సైజ్‌శాఖ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. కొత్తగా మంజూరైన ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ల భవన నిర్మాణం కొరకు సీఎం రేవంత్‌రెడ్డితో సంప్రదింపులు జరిపి నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు. విద్యార్థులు యువత మత్తు పదార్థాలు, డ్రగ్స్‌కు దూరంగా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్‌రెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్, ఈఎస్. నవీన్‌కుమార్, ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వో. జూపల్లి రవి, బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల మహేశ్ గౌడ్, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేశ్ యాదవ్, ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం. పావని, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు ఏర్ర మాధవి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వినోద్, ఘనాపూర్ మాజీ సర్పంచ్ బి. గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎస్. శ్రీకాంత్ రెడ్డి, వేముల సత్తయ్య గౌడ్, బాస్కర్‌గౌడ్, ఏర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిపై అవగాహన ముఖ్యం

డాక్టర్ రవీంద్ర యాదవ్, డాక్టర్ శాంతి

**ధారూరు, నవంబరు 24, ప్రభాత వార్త:** క్షయ వ్యాధిపై ప్రజలు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీంద్ర యాదవ్ అన్నారు. సోమవారం ధారూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ వ్యాధిగ్రస్తులకు (పేషంట్స్)అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వ్యాధుల బారిన పడినప్పుడు వైద్యుల సలహాలు పాటించాలన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యం సమతుల్యమైన ఆహారాన్ని తీసుకుంటేనే రోగాలు తగ్గుతాయని అన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వలన తినే అలవాట్లతో కొన్ని జబ్బులు రావడం సాధారణమే అని చెప్పారు. వచ్చిన వ్యాధిని తగ్గించుకోవడం మన చేతుల్లోనే ఉందని గుర్తు చేశారు. ఎలాంటి జబ్బులు వచ్చిన ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. అనంతరం కొందరు దాతలు ముందుకు వచ్చి రోగులకు నిత్యవసర సరుకుల ు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధారూర్ పీహెచ్సీ డాక్టర్ శాంతి, డాక్టర్ అజ్రా, ఎంపీహెచ్ఈఓ విజయేందర్, ల్యాబ్ సూపర్వైజర్ రాజేందర్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ అశోక్ టీబీహెచ్వీ నరేందర్ కృష్ణ రోగులు తదితరులు పాల్గొన్నారు.



క్షయవ్యాధి పై అవగాహన కల్పిస్తున్న వైద్యులు



చీరలను పంపిణీ చేస్తున్న వైస్ చైర్మెన్

## మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

..ఎంసి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి

**పెద్దేముల్, నవంబరు 24, ప్రభాతవార్త:** మహిళా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని కోటపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి అన్నారు.సోమవారం పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో ఇందిరమ్మ చీరలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు డ్వాక్ర సంఘాల ద్వారా రుణాలు అందించడం జరిగిందని అన్నారు. మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500గ్యాస్ సిలెండర్లు, ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాలను ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంజీవ్, సీనియర్ నాయకులు రాధక్రిష్ణరెడ్డి, మైపూస్, సీసీ మంజుల, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు యాలటి పావని, మాజీ సర్పంచ్ పి.ప్రకాశం, విఓఏ అంజన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి పెద్దపీట

షాద్‌నగర్ ఎమ్మెల్యే “వీర్లపల్లి శంకర్” నియోజకవర్గానికి 92 వేల చీరలు
మొదటి విడతలో 50 వేల ఇందిర చీరెలు పంపిణీ
మహిళల ఆత్మగౌరవానికే ప్రతీకగా ఇందిరమ్మ చీరెలు
షాద్‌నగర్ లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యాఖ్యలు

**షాద్‌నగర్, నవంబరు 24, ప్రభాతవార్త :** మహిళల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం షాద్‌నగర్ నియోజకవర్గం కేంద్రమైన మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఆయా మండలాల అధికారుల సమక్షంలో పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళా సమాఖ్య సభ్యురాలు అదేవిధంగా మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు .నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే శంకర్ ఇందిరమ్మ చీరల పంపిణీ అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జోజయ్య, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాది జెడ్పిటిసిలు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, షాద్ నగర్ మైనార్టీ నేతలు జమ్రుద్ ఖాన్, ఎండి సర్వర్ పాషా, మొహమ్మద్ ఇబ్రహీం, మహిళా సమాఖ్య నాయకురాలు అరుంధతి రెడ్డి, రఘునాయక్, వీరేశం, జగదీశ్వరప్ప, శ్రీధర్ రెడ్డి, హరిందర్ రెడ్డి, జంగా నరసింహ యాదవ్, హాజిపల్లి సుదర్శన్ స్థానిక ఎమ్మార్వో నాగయ్య, ఎంపీడీవో బన్సిలాల్ తదితరులతో పాటు ఏపీఎం భగవంతు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు. ప్రతి మహిళకు పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ చీరలు అందించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో చీరల పంపిణీకి అవసరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు 92 వేల చీరలు ప్రభుత్వం పంపిణీ చేయబోతుందని, ఇందులో మొదటి విడుదల 50 వేల చీరలు ప్రస్తుతం గ్రామీణ ప్రాంత మహిళలకు తొలి విడతలో చీరలను పంపిణీ చేస్తున్నారని, ఆయన వివరించారు. గతంలో గతంలో ప్రభుత్వం ఇచ్చిన పంటచేలా రక్షణకు కట్టుకున్నారని అలా కాకుండా ఇప్పుడు ప్రభుత్వం ఎంతో జాగ్రత్తలు తీసుకుని సిరిసిల్ల చేనేత కార్మికుల ద్వారా చీరలను తయారు చేయించి ప్రత్యేకంగా ఇందిరమ్మ చీరలను మహిళలకు అందజేస్తున్నామని అన్నారు. నేత కార్మికులకు ఈ పనులు అప్పజెప్పినందుకు ఎంతో నాణ్యంగా చీరలు తయారు చేయడం జరిగిందని దీంతో ఆలస్యం జరిగినందుకు దసరాకు మహిళలకు చీరలు ఇవ్వలేదని ఇప్పుడు మంచి చీరలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. అర్హులైన వారందరికీ చీరలు పంపిణీ జరిగేలా పక్కాగా పర్యవేక్షణ చేయాలని ఎమ్మెల్యే స్థానిక అధికారులకు సూచించారు.



చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంకర్



ఎమ్మెల్యేకు నాటు కోళ్లను బహుమతిగా ఇస్తున్న మహిళలు

### మొదటి విడతలో10 మహిళ గ్రూపులకు చీరెలు వితరణ చేసిన ఎమ్మెల్యే

**నందిగామ, నవంబరు 24, ప్రభాతవార్త :** మహిళల గౌరవం పెంచడమే సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ లక్ష్యమని, వారి ఆశీర్వాదంతోనే ప్రగతి వైపు అడుగులు వేస్తున్నారని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. సోమవారం నందిగామ మండలంలోని 10 స్వయం సహాయ సంఘాలకు సుమారు 6447 చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలో లేని వారికి సైతం చీరలను అందజేస్తామని, ఎవరు నిరుత్సా హవడవద్దన్నారు. అర్హులందరికీ త్వరలోనే మరో6800 చీరలను తెప్పిస్తున్నట్లు ఎమ్మెల్యే హామీ ఇచ్చారని నందిగామ ఏపీఎం భగవంతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమతి, నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు ,షాద్నగర్ ఏఎంసీ డైరెక్టర్ సి నర్సింలు,నందిగామ మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, బొమ్మగల నర్సింలు తదితరులు ఉన్నారు.



నందిగామ మహిళా సంగం మహిళలకు చీరలు అందజేస్తున్న ఎమ్మెల్యే



ఇందిరమ్మ ఇండ్ల సమస్యలపై హౌసింగ్ ఎండితో ఫోన్‌లో మాడుతున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



ఆయా గ్రామాల పంచాయతి కార్యదర్శులు వెంకటేశ్వర్ రెడ్డి, సంగమేశ్వర్, వివొయే లు రాధిక, రాజు, లక్ష్మి, షహనాజ్ సుల్తానా, సహాయక సంఘాల మహిళలు భ్రమరాంబ, పోచారం వెంకటేష్ , సిసిలు పోచయ్య మహిళలు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

### మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి
ఎమ్మెల్యే కాలే యాదయ్య

**మొయినాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి పేరున చీరలు పంపిణి కార్యాక్రమం చేప్పట్టారు, ముఖ్యఅతిధిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మహజరయ్యారు, ఈకార్యాక్రమానికి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మెన్ లుగంటి మధుసుదన్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర నాయకులు శాబాద్ దర్శన్ పాల్గోన్నారు, సోమవారం మొయినాబాద్ మండలంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి పేరున డ్రాక్రా సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను డ్వాక్ర సంఘాల మహిళలకు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు, ప్రత్యేకంగా మహిళల కొసం వారి సోంతకాల పై నిలబడేలా వడ్డీలేని రుణాలను వారికి అందిస్తుందని గుర్తుచేశారు, ఈ కార్యాక్రమంలో, పిఎసిఎస్సి చైర్మెన్ మందాడి చెంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యకారుల విభాగం చైర్మెన్ మహేందర్ ముధిరాజ్, పాటి శ్రీనివాస్ రెడ్డి, మర్కెట్ కమిటి డైరెక్టర్, మాజి ఎంపీటిసి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు గడ్డం వెంకట్ రెడ్డి, అశోక్ యాదవ్, ఎంపీడివో సంధ్య, కమ్మరి యాదగిరి చారి, నేరెట్ల రాజుగౌడ్, డ్వాక్ర మహిళలు తధితరులు పాల్గోన్నారు.



చేవెళ్ల ఎంపిడిఓ కార్యాలయంలో డ్వాక్రా సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను అందజేసిన చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య

### మహిళల అభివృద్ధికి ప్రభుత్వం వడ్డీలేని రుణాలు
-చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య వెల్లడి

**చేవెళ్ల, నవంబరు 24, ప్రభాతవార్త:** మహిళలు అర్థికంగా ఎదుగెందుకు ప్రభుత్వం వడ్డీలేని రుణాలను అందిస్తుందని చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. సోమవారం చేవెళ్ల ఎంపిడిఓ కార్యాలయంలో మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతిని పురస్కరించుకుని డ్వాక్రా సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను అందజేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ మహిళల పేరుమిదనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామన్నారు. గ్రామాలు అభివృద్ధి చేందాలంటే మహిళలు అర్థికంగా ఎదుగాలన్నారు. మహిళ సంక్షేమం కోసం పలు పథకాలను ప్రవేశపెడుతూ సక్రమంగా అమలు చేస్తున్నామన్నారు.మహిళలకు చేయూతనిచ్చేందుకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపీణీని చేస్తున్నామన్నారు. నాణ్యత గల చీరలను మాత్రమే అందజేస్తున్నామన్నారు. మహిళలు అభివృద్ధికి మరో అడుగు వేసేందుకు ప్రభుత్వం వడ్డీలేని రుణాలను అందజేస్తుందన్నారు. మహిళల అభివృద్ధికి సిఎం రేవంత్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపిడిఓ హిమబిందు,జిల్లా గ్రంథాలయ సంస్ద చైర్మన్ మదుసూదన్‌రెడ్డి,చేవెళ్ల సహకారం సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి,చేవెళ్ల మార్కెట్ కమిటి చైర్మన్ పెంటయ్యగౌడ్,వైస్ చైర్మన్ బి.రాములు,గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ పాండు,మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి,సీనియర్ నాయకుడు ఆగిరెడ్డి, మాజీ సర్పంచులు బీమయ్య, జనార్దన్‌రెడ్డి,శంకర్,మాదుసూదన్‌గుప్తా,పడాల ప్రభాకర్ తదితరులు పాల్గోన్నారు.

## చేవెళ్ల నియోజకవర్గ కెటిఆర్ సేనా అధ్యక్షుడుగా బ్యాగరి సుదర్శన్ ఎన్నిక

**చేవెళ్ల, నవంబరు 24, ప్రభాతవార్త:** చేవెళ్ల నియోజకవర్గ కెటిఆర్ సేనా అద్యక్షుడుగా బ్యాగరి సుదర్శన్‌ను ఎన్నుకున్నట్లు కెటిఆర్ సేనా రాష్ట్ర అద్యక్షుడు మెంగని మనోహర్ తెలిపారు.చేవెళ్ల మండలం తలారం గ్రామానికి చేందిన బ్యాగరి సుదర్శన్‌ను నూతనంగా కెటిఆర్ సేనా అద్యక్షుడుగా నియమించామని కెటిఆర్ సేనా రాష్ట్ర అద్యక్షుడు మెంగని మనోహర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సేనను బలోపేతనం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హమిలు అమలు పరిచేంతరవకు పోరాటం చేస్తుందన్నారు. మాజీ సిఎ కెసిఆర్ హయంలో రాష్ట్రం అభివృద్ధి సాధించగా సిఎం రెవంత్‌రెడ్డి పాలనలో తెలంగాణ ప్రజలు కష్టాలు పడుతున్నారన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లను అమలు సాధనకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో బిఆర్‌ఎస్‌ను బలోపేతం చేసేందుకు శాయశక్తుల పాటుపడుతానని నూతనంగా ఎన్నికైన చేవెళ్ల నియోజకవర్గ కెటిఆర్ సేనా అద్యక్షుడు బ్యాగరి సుదర్శన్ తెలిపారు. కెటిఆర్ సేనను గ్రామాలల్లో కమిటిలను కూడ వెస్తామన్నారు.



# పలుచోట్ల ఇందిరా మహిళ శక్తి చీరెల పంపిణీ

### పండుగలా ఇందిరా మహిళ శక్తి చీరెలు పంపిణీ

**రంగారెడ్డి జిల్లా, నవంబరు 24, ప్రభాతవార్త:** ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని పండగలా ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం సాగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.సోమవారం శంషాబాద్ మండల పరిషత్ కార్యాలంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శకినత చీరల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అతిథిగా హాజరై మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గారు మాట్లాడుతూ...మహిళలు ఆర్థికంగా, సామాజికంగా శక్తిమంతులుగా మారడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసి, వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు మరియు మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి : ఎమ్మెల్యే



ఓవర్ బ్రిడ్జి పనులను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మైలార్ దేవ్ పల్లి రైల్వే ట్రాక్ వద్ద చేపట్టిన ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.సోమవారం ఓవర్ బ్రిడ్జిపై జరుగుతున్న పనులను జోనల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి. రాజేంద్రనగర్ డిస్యూటీ కమి షనర్ సురేందర్ రెడీ ,స్థానిక నాయ కులతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పరిశీలించారు.ఈ సంద ర్భంగా పాతబస్తికి ప్రధానంగా ఉన్న మైలార్ దేవ్ పల్లి రోడ్డును మూసివేయ దంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారని మైలార్ దేవ్ పల్లి వద్ద రోడ్డు మూసివేయడంతో. బహ దూర్ పూర్. శాస్త్రీపురం ,వల్లేపల్లి, ఒవైసీ హిల్స్. ప్రాంతాల నుండి వచ్చే వాహనదారులు అరాంఘర్ నుండి రావడం వలన అరాంఘర్ చౌరస్తా వద్ద తీవ్రమైన ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుండడంతో ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడంతో జనవరిలోగా ప్రారంభో త్సవానికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

### పార్టీలకతీతంగా నిరుపేదలకే సంక్షేమ పథకాలు

**యాచారం,నవంబరు 24, ప్రభాతవార్త:** నిరుపేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం యాచారం మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన నిరుపేద లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అందజేసింది అన్నారు. ఇందిరమ్మ ఇల్లు, భూభారతి, రేషన్ కార్డులు, లాంటి ఎన్నో సంవత్సరాల నుంచి పొందలేని సంక్షేమ పథకాలను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అందజేసింది అన్నారు. పార్టీలకతీతంగా నిరుపేదలకే సంక్షేమ పథకాలు అందాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పాటిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి,ఎంపీడీవో రాధా రాణి,ఎంపీ ఓ శ్రీలత, సూపరిండెంట్ శైలజ, వ్యవసాయ శాఖ ఏవో రవి నాథ్, ఏపీఎం రవీందర్, వివిధ గ్రామాల సెక్రటరీలు, ఏఎంసీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, డైరెక్టర్లు ముస్కు నరసింహ, నాయకులు రాచర్ల వెంకటేశ్వర్లు, బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, ఉప్పల భాస్కర్, తెలగమల్ల రవీందర్, గోరేటి వెంకటేశం, వివిధ గ్రామాల మహిళా సంఘాల మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రంగారెడ్డి

### ఏకగ్రీవం అయితే కోటి రూపాయలు నిధులు మంజూరు చేస్తా
ఎమ్మెల్యే మల్ రంగారెడ్డి

**యాచారం,నవంబరు 24, ప్రభాతవార్త:** స్థానిక సంస్థ ఎన్నికలలో సర్పంచ్ ఏకగ్రీవమైన గ్రామానికి ఒకటి లేదా రెండు కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం యాచారం మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ మహిళా శక్తి చీరలు పంపిన అనంతరం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో అధిక సంఖ్యలో సర్పంచులు గెలుచుకునేందుకు అన్ని శక్తులు కృషి జరుగుతుందన్నారు. ఇలాంటి సందర్భంలో గ్రామాలలో ఎక్కడ వీలైతే అక్కడ ఏకగ్రీవం చేసుకొని కోటి రూపాయల నిధులను మంజూరు చేయించుకోవాలన్నారు. అన్ని పార్టీల వారిని ఒకదానికి తీసుకొచ్చాడని రాజకీయ లక్షణం అని రిజర్వేషన్ల ప్రక్రియలలో ఎలాంటి అవకతవకలు లేవని నిర్పక్షపాతంగా జరిగాయన్నారు. గెల్పే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ఏకతా వచ్చి అధిక సంఖ్యలో గెలుచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గురునాథ్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు మస్కు నరసింహ, గులాం అక్బర్, రాచర్ల వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్ రెడ్డి, అరవింద్ నాయక్,భాస్కర్, వెంకటేశం, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



### సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

**కడ్తాల్, నవంబరు 24, ప్రభాతవార్త:** ప్రతి ఆడబిడ్డకు తెలంగాణ సారే చీరే అందిస్తాం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. కడ్తాల్ మండల కేంద్రంలోని ఎంబీఏ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం మరియు సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లు రవి పాల్గొని లబ్ధిదారులకు చీరలు, సిఎం సహాయనిది చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపి మాట్లాడుతూ ప్రభుత్వం పేద కుటుంబాల పండుగను సంతోషంగా జరుపుకునేలా ఇంది రమ్మ చీరలను అందిస్తున్నట్లు, అలాగే వైద్యచికిత్సలు మరి యు అత్యవసర పరిస్థితుల్లో సిఎం సహాయ నిధి వలన అనేక కుటుంబాలు ఉపశమనాన్ని పొందుతున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం చేరేలా కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు .కార్యక్రమాన్ని పార్టీ మండల అధ్యక్షులు సభావత్ బిచ్య నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమంలో అధికారులు తహసిల్దార్, ఎంపిడిఒ, ఎపిఎం, పిసిసి సభ్యులు ఆయిల శ్రీనివాస్ గౌడ్, ఎంసి చైర్మన్ యాట గీత నరసింహ, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్, యట నరసింహ, భిక్య నాయక్, జంగీర్ అలీ,లక్ష్మపతి, బిక్షపతి, రామకృష్ణ, శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అలాగే ఇందిరమ్మ చీరలు అందుకున్న పలువురు మహిళలు పాల్గొన్నారు.



చీరల పంపిణీ చేస్తున్న నాయకులు

### మహిళలకు అధిక ప్రాధాన్యత
..ఐకెపి సిసిలు

**మోమిన్‌పేట్, నవంబరు 24, ప్రభాతవార్త:** మోమిన్ పేట మండల పరిధిలోని వెల్చాల్, కోల్కుంద, దుర్గుచెర్వు, టేకులపల్లి, మొరంగపల్లితో పాటు పలు గ్రామాల్లో, స్థానిక కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణి కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోల్కుంద మాజీ సర్పంచ్ తెలంగాణ సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొనింటి సురేష్ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తర్వాత ఇచ్చిన 6, హామీలు మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, సన్న బియ్యం, ఉచిత వంట గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాల ు చెప్పినట్లుగానే నెరవేర్చడం జరిగిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ప్రభుత్వ పథకం అమలులో మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని వ్యాఖ్యానించారు. ఆర్థిక ప్రగతితో రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే ఉద్దేశంతోనే మహిళల కోసం పథకాల ు రూపకల్పన చేస్తుందని ఆయన స్పష్టంచేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ు భారీ మెజారిటీతో గెలిపించాలని సురేష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి మహెందర్ చారి, కే. శ్రీనివాస్, గ్రామ సోషల్ మీడియా కన్వీనర్ శేఖర్ యాదవ్, విజయ్ కుమార్, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, నర్సింలు,